
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 232 | మంగళవారం, 3-3-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 8 | వెల రూ. 5/-




# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

**వికారాబాద్‌లో రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం**

**పీఏసీ ఛైర్మన్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన సమావేశం**

**ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం తదితర అంశాలపై నేతల చర్చలు**

**ప్రతి ఒక్కరూ కట్టుబడి పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు**



**వికారాబాద్,(సామాజిక తెలంగాణ ప్రతినిధి):**రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కట్టుబడి పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి ఫలితం తప్పక లభిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లాలో జరిగిన తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో దాదాపు రెండు గంటల పాటు మాట్లాడిన ఆయన, పార్టీ సిద్ధాంతాలపై దిశానిర్దేశం చేశారు.రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 60 మంది డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల కోసం వికారాబాద్ జిల్లా అనంతగిరి హరిత రిసార్ట్స్‌లో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఫిబ్రవరి 21న ప్రారంభమైన ఈ శిబిరం పది రోజుల పాటు కొనసాగి ఇవాళ ముగిసింది. ఈ శిబిరాన్ని

2లో

# తెలంగాణ పౌరుల కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

***24ఐ7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు***

***సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో ఇప్పటికే నిరంతరం సంప్రదింపులు***

***ఎలాంటి ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు.***



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ పౌరుల కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24×7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో ఇప్పటికే నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను అంచనా వేస్తున్నారు. ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. ప్రస్తుతం ఇరాన్, గల్ఫ్ తదితర ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు.

**24ఐ7 కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు:(న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి పనిచేస్తుంది)**

శ్రీమతి వందన బరువా : 091 9871999044,శ్రీ సీహెచ్. చక్రవర్తి : 091 9958322143, శ్రీ జావేద్ హుస్సేన్ : 9910014749 శ్రీ రక్షిత్ నాయక్ : 091 9643723157 మధ్యప్రాచ్య ప్రాంత పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## ఇరాన్ దాడులను ఖండించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ:**పశ్చిమాసియాలో సైనిక ఘర్షణ వేళ బహ్రెయిన్ రాజు హమాద్ బిన్ ఈసా అల్ ఖలీఫా, సౌదీ అరేబియా యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్‌లతో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం మాట్లాడారు. ఆ రెండు దేశాలపై ఇరాన్ దాడులను మోదీ ఖండించారు. ఇక ఇదే సమయంలో బహ్రెయిన్, సౌదీ అరేబియా దేశాల్లో నివసిస్తున్న భారతీయుల బాగోగులపై ప్రధాని ఆరా తీశారు. బహ్రెయిన్ రాజు, సౌదీ యువరాజుకు మోదీ చేసిన ఫోన్ కాల్ సంభాషణల వివరాలను భారత ప్రభుత్వ అధికార వర్గాలు మీడియాకు వెల్లడించాయి. అంతకుముందు ఆదివారం రోజు యూఏఈ ప్రెసిడెంట్ షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు కూడా భారత ప్రధాని ఫోన్ కాల్ చేశారు. యూఏఈపై ఇరాన్ దాడులను మోదీ ఖండించారు. ఆ దాడుల వల్ల యూఏఈలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపాన్ని ప్రకటించారు. ఈ కష్టకాలంలో యూఏఈకి అండగా నిలుస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రవాస భారతీయుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నందుకు యూఏఈ ప్రెసిడెంట్‌కు ధన్యవాదాలు తెలిపారు. సైనిక ఉద్రిక్తతలను తగ్గించాలని, ప్రాంతీయ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని మిడిల్ ఈస్ట్ దేశాలకు ప్రధాని పిలుపునిచ్చారు."పశ్చిమాసియా ప్రాంతంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై బహ్రెయిన్ రాజు, సౌదీ యువరాజులతో చర్చించాను. ఆ రెండు దేశాలపై ఇటీవలే ఇరాన్ చేసిన దాడులను ఖండించాను. ఈవిధంగా దాడులు చేయడం అనేది ఇతర దేశాల సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలకు భంగం

2లో

# గల్ఫ్‌లో బాంబుల వర్షం

***తెలంగాణలోని వలసకార్మికుల కుటుంబాల్లో అలజడి***

***పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా తెలంగాణలో అలజడి***

***నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి ఉపాధి కోసం***

***గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు సుమారు 75 వేలు***

***క్షేమసమాచారం తెలియక ప్రశ్నార్థకంలో కుటుంబీకులు***






**హైదరాబాద్ (సామాజిక తెలంగాణ ప్రతినిధి):** పశ్చిమాసియాలో భీకర యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. దీని ప్రభావం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలపై పడుతోంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి సుమారు 75 వేలకు పైగా ప్రజలు ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారు. ఇరాన్‌తో అమెరికా కూటమి మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారి కుటుంబ సభ్యులు క్షణమొకయుగంలా గడుపుతున్నారు. తమ వారి యోగక్షేమాల సమాచారం కోసం తల్లడిల్లుతున్నారు. తమ వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నారు.

2లో

## సర్కారు చేతికి హైదరాబాద్ మెట్రో

***ఆపరేషన్స్ అండ్ మెయింటనెన్స్ పూర్తిగా థర్డ్ పార్టీదే***

***హైదరాబాద్ మెట్రో సర్కారు చేతికొచ్చినా నిర్వహణ బాధ్యత చూసుకోనున్న కియోలిస్***

***స్వాధీనానికి ముందే రుణాల రీఫైనాన్సింగ్‌కు కసరత్తు చేస్తున్న ప్రభుత్వం***



**హైదరాబాద్ (సామాజిక తెలంగాణ):** మెట్రో రైలును ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే నిర్వహణ ఎలా? ఇప్పటి మాదిరిగా సమర్థంగా నిర్వహించగలదా? అనే అనుమానాలు తలెత్తడం సర్వసాధారణం. ఎందుకంటే మెట్రో ఆపరేషన్స్ చాలా సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది. ప్రజా రవాణా భద్రత కూడా చాలా కీలకం. మెట్రోను ప్రభుత్వం టేకోవర్ చేసినా ఆపరేషన్స్ అండ్ మెయింటనెన్స్ పూర్తిగా థర్డ్ పార్టీనే చూస్తుందని హైదరాబాద్ మెట్రో రైలు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ యాజమాన్యంలో ఉన్నప్పటికీ మెట్రో రైలు ఆపరేషన్స్‌ను మాత్రం ఫ్రాన్స్ దేశానికి చెందిన కియోలిస్ అనే సంస్థ చూస్తోంది.ఆ సంస్థతో ఎల్ అండ్ టీ చేసుకున్న ఒప్పందం ఈ సంవత్సరం నవంబర్ నెల వరకు ఉంది.

2లో

# హైదరాబాద్‌కు రావాల్సిన 26 విమాన సర్వీసులు రద్దు

***ఇజ్రాయెల్- ఇరాన్ దేశాల్లో యుద్ధ వాతావరణంతో విమానాలపై తీవ్రప్రభావం***

***గల్ఫ్ నుంచి హైదరాబాద్?కు రావాల్సిన 26 విమానాల సర్వీసు రద్దు***

***క్షిపణుల దాడులు తగ్గిన తర్వాతే ప్రారంభమవుతాయని వెల్లడి***




**హైదరాబాద్ (సామాజిక తెలంగాణ):** ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల్లో యుద్ధ వాతావరణం ఏర్పడటంతో అంతర్జాతీయ విమాన యాన రంగంపై తీవ్ర ప్రభావం పడింది. ఆదివారం కువైట్, అబుదాబీ, రియాద్, మస్కట్, షార్జా, బహ్రెయిన్, దమ్మామ్, జెడ్డా, మదీనా, దోహా, దుబాయ్ నగరాల నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన 26 అంతర్జాతీయ విమాన సర్వీసులు ఆయా ఎయిర్?పోర్టుల్లోనే ఆగిపోయాయి.ఈ నేపథ్యంలో హైదరా బాద్ నుంచి గల్ఫ్ దేశాలకు రాక పోకలు సాగిస్తున్న ఇంటర్నేష

2లో

# తెలంగాణ మత్స్యకారులు

## మత్స్య కార్మిక సంఘం టీఎంమెక్స్ రాష్ట్ర కమిటీ

***మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి***

***వచ్చే బడ్జెట్ లో 5000 కోట్ల రూపాయలు కేటాయించాలి.***



**హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ మార్చ్ 02:** మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి 2026-27 బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని, గత 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో 986 మంది మత్స్యకారులు చనిపోయి, ఆ కుటుంబాలు ఎక్స్ గ్రేషియో నిధులను ఈ బడ్జెల్లో కేటాయించాలని ఈ నెల 09వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లలకు కలెక్టరెట్ల ముందు నిరాహార దీక్షలు చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని ప్ర.కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ

2లో

## ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలు

### బడుగు-బలహీన వర్గాల గళంగా నిలిచి సభా గౌరవాన్ని కాపాడిన మహానేత శ్రీపాద రావు



**మార్చి సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్ :**ఐ ఎన్ టి యు సి ఆర్ జి -1 ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఆర్ జి -1 వైస్ ప్రెసిడెంట్ సదానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ మరియు తెలంగాణ ఐ ఎన్ టి యు సిసెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజాబంధు, మంథని ముద్దుబిడ్డ అయిన శ్రీపాద రావు గ్రామ సర్పంచ్ స్థాయి నుండి ప్రారంభించి ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్ పదవి వరకు ఎదిగిన అరుదైన ప్రజానాయకుడని కొనియాడారు. సాధారణ ప్రజల సమస్యలను శాసనసభలో గళమెత్తి ప్రస్తావించి, సభా పరిపాలనలో నిష్పక్షపాత ధోరణి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. రైతులు, కార్మికులు, బడుగు-బలహీన వర్గాల సంక్షేమం పట్ల ఆయనకు ఉన్న కట్టుబాటు యువతకు ఆదర్శమని అన్నారు.అలాగే ఆయన అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్రంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు గారు రాష్ట్రాన్ని ఐటీ రంగంలో అభివృద్ధి పరుస్తూ అన్ని శాఖల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, స్థానికంగా టి పి సి సి జనరల్ సెక్రటరీ శ్రీను బాబు ప్రజల మధ్య ఉంటూ ప్రతి ఎన్నికలో విజయమే లక్ష్యంగా సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వారు శ్రీపాద రావు రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న వారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, జనరల్ సెక్రటరీ లక్ష్మీపతి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ దాస్, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్, సెక్రటరీ నవీన్, పిట్ సెక్రటరీలు ఆంజనేయులు, నారాయణ, అనిల్, పైడిపల్లి అశోక్ గౌడ్, మహిళా నాయకులు , స్వప్న , దేవ కర్ణ, సుభద్ర, లావణ్య, రాజ్యలక్ష్మి, సులోచన, రాజేశ్వరి, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వంగా వీరస్వామి, నారాయణ రెడ్డి, తాటి రాజయ్య, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్కారు చేతికి హైదరాబాద్ మెట్రో

(మొదటిపేజీ తరువాయి)


దీంతో ప్రభుత్వం మెట్రోను స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా ఈ సంస్థే నిర్వహణ బాధ్యతలు చూడనుంది. అలాగే గడువు ముగిశాక ఒప్పందాన్ని మరో ఏడాది పొడిగించాలని రేవంత్? రెడ్డి సర్కారు ఇప్పటికే నిర్ణయించింది. ప్రభుత్వ పరంగా పర్యవేక్షణ కోసం రైల్వే అధికారులను జాతీయ స్థాయిలో నోటిఫికేషన్ ఇచ్చి నియమించనున్నట్లు ఓ కీలక అధికారి తెలిపారు. ఈ క్రమంలో మెట్రో ఆపరేషన్స్ పరంగా ఎలాంటి తేడా ఉండదని, పైగా అప్పులపై వడ్డీ భారం తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎల్ అండ్ టీ మెట్రోకు 2025 డిసెంబరు నాటికి రూ.12,965 కోట్ల అప్పులున్నాయి. తొలుత బ్యాంకుల కన్సార్షియం నుంచి అప్పులు తీసుకున్నా, అధిక వడ్డీలను తగ్గించుకునేందుకు రీఫైనాన్సింగ్ చేసి డిబెంచర్లు, కమర్షియల్ పేపర్ల ద్వారా సమీకరించింది. వీటిపై 6.68 శాతం నుంచి 9.85 శాతం వరకు అసలుపై వడ్డీలను చెల్లిస్తోంది. ప్రభుత్వం కూడా 15 ఏళ్లకు రూ.900 కోట్ల సాఫ్ట్లోన్ను గతంలోనే ఇచ్చింది.బదలాయించుకోవడంతో పాటు అవకాశం ఉన్న మేరకు రీ ఫైనాన్సింగ్కు కసరత్తు చేస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ కార్పొరేషన్ను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ రుణ మంజూరుకు అంగీకరించినట్లు సర్కారు తెలిపింది. రూ.4,374 కోట్ల కమర్షియల్ పేపర్లను ఎల్ అండ్ టీ లెటర్ ఆఫ్ కంఫర్ట్ మద్దతుతో స్వల్ప కాలానికి తీసుకుంది. ఎల్ అండ్ టీ వైదొలిగితే లెటర్ ఆఫ్ కంఫర్ట్ రద్దు కానుంది. రూ.8,657.5 కోట్ల ఎన్సీడీ పేపర్లలోనూ కంట్రోల్ రిడింప్షన్ ఉంది. దీని ప్రకారం ఎల్ అండ్ టీ వాటా 27 శాతం కంటే తగ్గితే డిబెంచర్ హోల్డర్లు తమ డిబెంచర్లన్నీ నగదుగా మార్చుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

## గల్ఫ్‌లో బాంబుల వర్షం

(మొదటిపేజీ తరువాయి)

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి వెళ్లినవారు ఎక్కువగా భవన నిర్మాణ కార్మికులుగు పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంకొందరు ఇంటిపనులు చేసే వారిగా, డ్రైవర్లుగా, సహాయకులుగా, హోటళ్లలో క్లీనర్లుగా మరికొందరు సాఫ్ట్వేర్ ఉద్యోగాలుగా ఆయా దేశాల్లో ఉంటున్నారు.గల్ఫ్ దేశాలకు కార్మికులుగా వెళ్లివారి కళ్లముందే బాంబుల వర్షం కురియడంతో వారిలో ఒక్కసారిగా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వారంతా స్వస్థలాలకు వచ్చేందుకు తాపత్రయపడుతున్నారు. అయితే ఆయా దేశాల్లో గగనతలం మూసి వేయడంతో ఎటూవెళ్లలేని దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇళ్లకు వద్దామనుకుంటే విమాన సర్వీసులన్నీ రద్దయ్యాయి. మరి కొందరికి ఇళ్లకు చేరుకునేందుకు సరిపడ నగదు లేదు. ఇలాంటి అనుకోని విపత్తు రావడంతో ఏం చేయాలో తోచక ఉక్కిరిబిక్కిరవు తున్నారు. ఈ యుద్ధపరిణామం వారి కుటుంబాల భవిష్యత్తును ప్రశ్నార్థకం లోకి నెట్టేసింది. వలస వెళ్లిన వారు తమ క్షేమ సమాచారాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్ల ద్వారా, సోషల్ మీడియా సాయంతో తెలిపే ప్రయత్నాలు చేస్తున్నారు.దుబాయ్ విమానాశ్రయానికి దగ్గరలో కామారెడ్డికి చెందిన వంగ బాల్రెడ్డి ఓ మాల్లో పనిచేస్తున్నారు. దీనికి దగ్గరలోనే ఓ సైనిక స్థావరం ఉంది. అయితే బాల్రెడ్డి పనిచేస్తున్న మాల్కు సుమారు వంద మీటర్ల దూరంలోనే ఓ బాంబు పేలింది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో దేవుడిపైనా భారం వేసి బతుకుతున్నామని బాల్రెడ్డి కామారెడ్డిలో ఉన్న తన బంధువులతో ఫోన్లో పేర్కొన్నారు.చంద్రంగౌడ్ అనే వ్యక్తి దుబాయిలో పని చేస్తున్నాడని అతడి అన్నయ్య గోరంట్ల భాస్కర్గౌడ్ తెలిపారు. అతడు పనిచేస్తున్న ప్రాంతానికి దగ్గరలోనే బనియస్లో సైనికి స్థావరాలు ఉన్నాయని తెలిపారు. అక్కడే ఇదివరకు రెండుసార్లు బాంబు పేలుళ్లు జరిగాయని చెప్పారు. ప్రస్తుతానికి చంద్రంగౌడ్ కంపెనీ క్యాంపులో ఉన్నాడనీ ఆ ప్రాంతంలో సిగ్నల్స్ను నిలిపివేశారని అన్నారు. తమ్ముడి భద్రతపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నట్లు వివరించారు.ఇరాన్, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగువారు అప్రమత్తంగా ఉండాలిని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. ఆయా దేశాల్లో భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే హెచ్చరికలను పాటించాలని సూచించారు. తెలంగాణవాసులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వెల్లడించారు.

## సీఐ ఇంద్రసేనారెడ్డి ప్రవర్తన పై పరిశీలనకు ఆర్డర్స్ జారి



**మార్చి సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్ :** మానవ హక్కుల కమిషన్ విచారణ ఆర్డర్స్ జారీ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గోదావరిఖని లో వరుస వివాదాలకు జరుపుకుంటున్న నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించడం వ్యక్తిగతంగా దూషించడం బహిరంగంగా వ్యవహారం బిజెపి నాయకుడు సంజీవ్ కుమార్ గతంలో తెలంగాణ హ్యూమన్ రైట్స్ కమిషనర్ తెలియజేశారు సంజీవ్ కుమార్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన కమిషనర్ వచ్చేనెల 27న కమిషన్ ముందుకు హాజరు కావాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ సిపి కి ఆదేశాలు జారీ చేసింది ఈ ఆదేశాలను డాక్టర్ జస్టిస్ షమీంఅక్తర్ జారీ చేశారు ఈ వ్యవహారం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది .

# క్రిష్ణ మోహన్ కు జాతీయ సేవా రత్న జాతీయ అవార్డు

### జాతీయ కార్యాలయంలో అవార్డు ఎంపిక పత్రాన్ని పామెన వార్డు నాయకులు శ్రేయోభిలాషుల మధ్య అందుకున్న క్రిష్ణ మోహన్

### చిన్న వయసులో సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ

### సేవకు తగిన గుర్తింపు కొనియాడిన గ్రామస్థులు




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (సామాజిక తెలంగాణ):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డుకు చెందిన క్రిష్ణ మోహన్ ముదిరాజ్ చిన్న వయసు నుంచే పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిష్టాత్మక 'జాతీయ సేవా రత్న' అవార్డుకు ఎంపిక చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో బీజేవైఎం నాయకులుగా కొనసాగుతూ పార్టీలకతీతంగా ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలు చేస్తున్న క్రిష్ణ మోహన్ ను బహుజన సాహిత్య అకాడమీ గుర్తించింది.ఈ సందర్భంగా అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు ఎంపిక పత్రాన్ని హైదరాబాద్లోని జాతీయ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో క్రిష్ణ మోహన్ ముదిరాజ్ అందుకున్నారు.ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ, సమాజంలో వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మట్టిలో మాణిక్యాలను వెలికితీసి, వారి సేవలను గుర్తించి అవార్డులతో ప్రోత్సహించడం అకాడమీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇలాంటి గుర్తింపులు మరింత యువతను సమాజ సేవ వైపు ప్రేరేపిస్తాయని అన్నారు.కాగా, మార్చి 15న తిరుపతిలో నిర్వహించనున్న అల్ ఇండియా బహుజన రైటర్స్ కాన్ఫరెన్స్ లో అందించనున్న అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో క్రిష్ణ మోహన్ ముదిరాజ్కు 'జాతీయ సేవా రత్న' అవార్డును ఘనంగా ప్రదానం చేయనున్నట్లు నల్లా రాధాకృష్ణ వెల్లడించారు. సామాజిక సేవ చేయాలనే సంకల్పంతో సేవలు అందిస్తున్న వారిని బహుజన సాహిత్య అకాడమీ గుర్తిస్తూ ప్రతీ ఏటా ప్రత్యేక అవార్డుల కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికీ 22 దేశాల్లో కూడా బహుజన సాహిత్య అకాడమీ విస్తరించిందని ఇది హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ వెంట క్రియా శీలకంగా కొనసాగుతున్న కనుకుంట్ల విజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజన సాహిత్య అకాడమీ స్థాపించి ఎందరో మట్టిలో మాణిక్యాలను వెలికితీసి వారికి వివిధ రంగాల్లో జాతీయ అంతర్జాతీయ అవార్డులు అందిస్తూ ఎందరికో సమాజం లో గుర్తింపునిస్తున్న నల్లా రాధాకృష్ణ కృషి వెలకట్టలేని దని కొనియాడారు. నిత్యం మహనీయుల ఆశయాలకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా సేవలందిస్తున్న వారిని ప్రోత్సహిం చడం పట్ల ఆయన ప్రత్యేకతను వివరించారు. అవార్డు ఎంపిక పత్రాన్ని అందుకునే కార్యక్రమంలో చేవెళ్ళ మున్సిపల్ 8 వార్డు కౌన్సిలర్ దావలగారి గోపాల్ రెడ్డి అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర గోపాల్ లు వేదికపై జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తో పాటుగా వేదిక పై పాల్గొన్నారు. క్రిష్ణ మోహన్ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని కౌన్సిలర్ గోపాల్ రెడ్డి కొనియాడారు. ముందు ముందు సమాజం లో క్రిష్ణ మోహన్ తన సేవలు అందించాలని పార్టీలకతీతంగా పాల్గొన్న ప్రతి ఒక్కరూ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సీనియర్ కాంగ్రెసు పార్టీ నాయకులు శ్యాం రెడ్డి, రాజేందర్ రెడ్డి, బుచ్చప్ప, విష్ణు వర్ధన్ రెడ్డి, క్రిష్టా రెడ్డి, మల్లేష్, వరుణ్, ఎర్ర శ్రీకాంత్, నిరంజన్, వెంకటేష్, తిరుపతి, శ్రీనివాస్, శేఖర్, ఇమాన్, గణేందర్, లతో పాటు స్థానికులు, స్నేహితులు పాల్గొని అవార్డుకు ఎంపిక అయిన సందర్భంగా క్రిష్ణ మోహన్ ముదిరాజ్కు అభినందనలు తెలిపారు.




# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించగా, ఆ రోజు నుంచి ముగింపు వరకు పార్టీకి సంబంధించిన పలు అంశాలపై డీసీసీ అధ్యక్షులకు సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, వాటిపై నమ్మకంతో పని చేసే వారికి పార్టీలో లభించే ప్రాధాన్యం, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంలో డీసీసీ అధ్యక్షుల పాత్ర, నాయకత్వ లక్షణాలు, సీనియర్ నాయకులతో వ్యవహరించే తీరు వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. శిబిరం మొదట నుంచి చివర వరకు తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పది రోజుల పాటు అనంతగిరి హరిత రిసార్ట్స్‌లో కొనసాగిన ఈ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజర య్యారు. అంతకుముందు శంషాబాద్ విమానాశ్రయం లో రాహుల్‌కు రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. వికారాబాద్‌లోని అనంత పద్మనాభ ఆర్ట్స్ కళాశాలలో దాదాపు 45 నిమిషాల పాటు ఇరు రాష్ట్రాల్ల పీఏసీ సభ్యులతో రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్, బిల్లులు ఆమోదం పొందేందుకు కేంద్రంలో ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ సీనియర్ నేత వీ.హనుమంత్ రావు రాహుల్ గాంధీని కోరినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అలాగే దేశీయ, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణంపై రాహుల్ గాంధీ తన అభిప్రాయాలను వ్యక్తం చేసినట్లు సమాచారం.అనంతరం శిక్షణ శిబిరానికి చేరుకున్న రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు అక్కడే ఉన్నారు. డీసీసీ అధ్యక్షులను ఉద్దేశించి రాహుల్ గాంధీ దాదాపు రెండు గంటల పాటు ప్రసంగించి, పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానాన్ని వివరించడంతోపాటు, పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎలా అవకాశాలు లభిస్తాయో ఉదాహరణలతో వివరించారు. 19 ఏళ్ల కిందట జడ్పీటీసీగా ప్రారంభమైన తన రాజకీయ ప్రయాణం ముఖ్యమంత్రి పదవికి చేరిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై గళమెత్తినందుకు తనపై కేసులు నమోదయ్యాయని, నిన్న కూడా కోర్టుకు హాజరైనట్లు చెప్పారు. దేశం కోసం, పార్టీ కోసం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ప్రతి నాయకుడు అదే లక్ష్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్ల పోరాటాల ఫలితంగా రాహుల్ గాంధీ లోక్‌సభ ప్రతిపక్ష నేతగా ఎదిగారని పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమం అనంతరం రాహుల్ గాంధీ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీకి బయలుదేరారు. ఆయన వెంట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్‌కు రావాల్సిన 26 విమాన సర్వీసులు రద్దు

(మొదటిపేజీ తరువాయి)

నల్ విమాన సర్వీసులు అర్ధాంత రంగా నిలిచిపోవడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు, వాహనాల రద్దీ భారీగా తగ్గింది. ఆయా దేశాల్లో ఉద్రిక్తత పరిస్థితులు తగ్గుముఖం పట్టిన తర్వాతనే గల్ఫ్ దేశాల విమాన సర్వీసులు పునఃప్రారంభం అవుతాయని ఎయిర్?పోర్ట్? అధికారులు పేర్కొన్నారు.ఐరోపా దేశాలకు వెళ్లాల్సిన ఆరు విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఎయిరిండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. అమెరికా సహా ఐరోపాలోని కొన్ని దేశాలకు వెళ్లాల్సిన విమానాలను మిడిల్ ఈస్ట్‌లో ఉన్న ప్రత్యామ్నాయ గగనతల మార్గాల ద్వారా నడిపిస్తున్నామని తెలిపింది. అవి కూడా ఆలస్యంగా నడుస్తున్నాయని వెల్లడించింది. దుబాయ్, షార్జా విమానాలన్నింటినీ రద్దు చేసినట్లు స్పైస్‌జెట్ తెలిపింది. మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. విమానయాన సంస్థలను సంప్రదించిన తర్వాతే ఎయిర్‌పోర్టుకు రావాలని దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్స్‌లో పోస్టు చేసింది.మధ్యప్రాచ్యంలో యుద్ధం తీవ్రం కావడంతో హైదరాబాద్ ఆందోళన చెందుతోంది. ఉపాధి, ఉన్నత చదువులు, పుణ్యక్షేత్రాల సందర్శనకు ఆయా దేశాలకు వెళ్లిన తమ వారు క్షేమంగా తిరిగి వస్తారో లేదోనన్న ఆందోళన హైదరాబాద్ నగరంలోని సైదాబాద్, టోలీ చౌకి, పాతబస్తీ ప్రాంతాల్లోని బంధువులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఫోన్ చేసి వారి యోగక్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. గల్ఫ్ దేశాలతోపాటు ఇజ్రాయెల్, ఇరాన్ ప్రాంతాల్లో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తులు వేల సంఖ్యలో ఉన్నారు. యుద్ధం తీవ్రరూపు దాల్చడం, పలు విమాన సర్వీసులు రద్దు కావడం, గగనతలాన్ని మూసివేయడంతో అక్కడి వారు తమ తమ స్వదేశాలకు వెళ్లాలన్న మార్గాలు లేకుండా పోయాయి. ప్రస్తుతం యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారు బంకర్లలో తలదాచుకుంటున్నారు. ఆహారం, తాగునీటి నిల్వలు నిండుకుంటుండటంతో భయాందోళనలు ఎక్కువైపోతున్నాయి. హైదరాబాద్ నగరంలోని అమెరికన్ కాన్సులేట్, ఇతర విదేశీ కార్యాలయాల వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు దుబాయిలో చిక్కుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్‌కు చెందిన బంగారు నగలకు ఫైనాన్స్ చేసే ఓ కంపెనీ తమ బ్యాంకులో పని చేస్తున్న 340 మందిని నాలుగు రోజుల కిందట దుబాయి టూర్‌కు తీసుకెళ్లింది. అందులో 8 మంది మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వారు ఉన్నారు. వారంతా షెడ్యూల్? ప్రకారం పర్యటన ముగించుకొని శనివారం స్వదేశానికి రావాల్సి ఉంది. కానీ ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా దాడులతో దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని పూర్తిగా మూసేశాయి. దీంతో వారంతా ఎయిర్‌పోర్టులోనే చిక్కుకున్నారు. అనంతరం వారికి కంపెనీ ప్రతినిధులు హోటల్‌లో బస చేసేందుకు ఏర్పాటు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణ వార్తతో ఆదివారం పాకిస్థాన్ రణరంగంగా మారింది. ఖమేనీ మృతికి వ్యతిరేకంగా వందలాది మంది నిరసనకారులు కరాచీలో ఉన్న అమెరికా కాన్సులేట్ వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. అక్కడ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో నిరసనకారులు, భద్రతా దళాల మధ్య చెలరేగిన ఘర్షణల్లో 10 మంది మరణించినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. 30 మందికిపైగా గాయపడినట్లు పేర్కొన్నాయి. మరోవైపు, ఖమేనీ మృతికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌లోని పలు నగరాల్లో సైతం ఆందోళనలు చెలరేగాయి.

## వనపర్తి రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పరిస్థితి విషమం



**సామాజిక తెలంగాణ వనపర్తి న్యూస్.** వనపర్తి మండలం చిట్యాల మార్కెట్ యార్డ్ ముందు రాత్రి 8 గంటలకు పల్సర్ బైక్ కారు ఢీకొన్న ప్రమాదంలో బైక్ పై ఉన్న బిజినపల్లి మండలం మహాదేవుని పేట కు చెందిన హేమంత్, శ్రీకాంత్, విజయ్ గాయపడ్డారు ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో మహబూబ్నగర్ ఆసుపత్రికి తరలించగా ఒకరికి వనపర్తి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. వనపర్తి రూరల్ ఎస్సై రిషి కేస్ తెలిపినారు. కుటుంబ సభ్యుల వారి వెంట నే ఉన్నారు. ఫిర్యాదు అందలేదని చెప్పారు.

## ఇరాన్ దాడులను ఖండించిన ప్రధాని మోదీ

(మొదటిపేజీ తరువాయి)

కలిగించినట్లు అవుతుంది. అందుకే ఆ దాడులను భారత్ ఖండించింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రవాస భారతీయుల యోగ, క్షేమాలను పర్యవేక్షిస్తున్నందుకు బహ్రెయిన్ రాజు, సౌదీ యువరాజులకు ధన్యవాదాలు చెప్పాను" అని పేర్కొంటూ ప్రధాని మోదీ ఒక ట్వీట్ చేశారు."బహ్రెయిన్ రాజుతో ఫోన్ కాల్‌లో నా చర్చలు ఫలవంతంగా జరిగాయి. ఆ దేశంపై ఇరాన్ చేసిన దాడులను భారత్ ఖండిస్తోంది. బహ్రెయిన్ ప్రజలకు భారత్ సంఘీభావాన్ని ప్రకటిస్తోంది. ఈ కష్టకాలంలో వారికి అండగా మేం నిలుస్తాం. ప్రవాస భారతీయుల భద్రతకు పెద్దపీట వేస్తున్నందుకు భారత్ తరపున నా ధన్యవాదాలు" అని పేర్కొంటూ ప్రధాని మోదీ మరొక ట్వీట్ చేశారు. సోమవారం ఉదయం న్యూదిల్లీలో కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీతో కలిసి భారత ప్రధాని మోదీ సంయుక్త మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఇందులోనూ మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ప్రపంచంలో జరుగుతున్న సైనిక సంఘర్షణల విషయంలో భారత్‌కు ఒక స్పష్టమైన వైఖరి ఉందని ఆయన తెలిపారు. భారత్ ఎల్లప్పుడూ శాంతి, సుస్థిరతలకే ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఘర్షణలకు దిగడం కంటే శాంతియుత పరిష్కారాలను వెతుక్కోవడమే మంచిదని మోదీ సూచించారు. అటువంటి ప్రయత్నాలకు సదా భారత్ మద్దతు లభిస్తుందన్నారు. పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయుల భద్రత కోసం అక్కడి దేశాలతో కలిసి పనిచేస్తున్నామని ప్రధాని వెల్లడించారు. భారత్, కెనడా లాంటి ప్రజాస్వామ్య దేశాలు జట్టు కడితే, ప్రపంచ శాంతి గళం మరింత బలాన్ని పొందుతుందన్నారు. అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూకు కూడా ప్రధాని మోదీ ఫోన్ కాల్ చేశారు. ఆదివారం రోజు ఒమన్ విదేశాంగ మంత్రి బద్ర్ అల్ బుసైదీకి భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఫోన్ చేసి మాట్లాడారు. అణ్వస్త్ర కార్యక్రమంపై స్విట్జర్లాండ్‌లోని జెనీవా వేదికగా ఇరాన్- అమెరికా జరిపిన చర్చలకు ఒమన్ దేశమే మధ్యవర్తిగా వ్యవహరించారు. ఈనేపథ్యంలో ఆ చర్చల్లో ప్రస్తావనకు వచ్చిన కీలక అంశాల గురించి ఎస్ జైశంకర్ తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న సైనిక ఘర్షణ పర్యవసానాలపైనా వారిద్దరు డిస్కస్ చేశారు.
తెలంగాణ మత్స్య కారులు

## మత్స్య కార్మిక సంఘం టీఎంమెక్స్ రాష్ట్ర కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు.ఈ రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రం ముందు కరపత్రాన్ని రిలీజ్ చేశారు ఈ కార్య క్రమంలో రాష్ట్ర అధ్యక్ష ప్ర.కార్యదర్శి గోరెంకల నర్సింహ్మా, లెల్లెల బాలకృష్ణ రాష్ట్ర నాయకులు గొడుగు వెంకట్, బక్కి బాలమణి, గాండ్ల అమరావతి, మునిగల రమేష్, బోడంకి చందు, తేలు ఇస్తారి, మేఘనబోయిన శేఖర్ తది తరులు పాల్గొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇన్సూరెన్స్ తో పాటు మరో ఐదు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తామని తేదీ 21 ఏప్రిల్ 2017 సంవత్సరం జీవో నెంబర్ 6 ను విడుదల చేసి చట్టం చేసినారు, కానీ చనిపోయిన 986 మంది మత్స్యకార కుటుంబాలకు ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వక పోవడం చాలా బాధాకరం. మరొక విషాదకరమైన విషయం ఏమిటంటే గత దీ=వా ప్రభుత్వ కాలంలోనే 2020సం॥ కరోనా సమయంలో రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు ఆ సమయంలో చనిపోయిన మత్స్యకారులకు ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లించాల్సిన ప్రీమియం చెల్లించకపోవడం వల్ల ఆ సమయంలో చనిపోయిన మత్స్యకారులు ఎవ్వరికీ ఇన్సూరెన్స్ కంపెనీ వారు గ్రూప్ యాక్సిడెంట్ స్కీమ్ నష్టపరిహారం కూడా ఇవ్వలేదు.ఆ కరోనా సమయంలో చనిపోయిన మత్స్యకారులు ఎవరికీ ఇన్సూరెన్స్ రాలేదు. ఇన్సూరెన్స్ రాకపోవడం వల్ల ఎక్స్ గ్రేషియో కూడా ఇవ్వమనే కండీషన్తో తీవ్ర నష్టంతో ఆ కుటుంబాలు చాలా ఇబ్బందికరమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ సంఘటనపై ఆనాటి ప్రభుత్వం ఎలాంటి విచారణ చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం. మత్స్యకారులంటే ప్రభుత్వాలకు పాలకులకు అధికారులకు ఎంత చిన్నచూపు ఈ ఘటనను బట్టి మాకు అర్థం అవుతుంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమం పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదు. ఫలితంగా ఈ వృత్తిని నమ్ముకున్న లక్షలాదిమంది మత్స్యకారులు ఆర్థికంగా ఎదగలేక పేదరికంలో అనేక ఇబ్బందులు గడుపుతూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం బడ్జెట్లో బడా పెట్టుబడుదారులకు సంపన్న వర్గాలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు వారి ప్రయోజనాలను కాపాడుతున్నారు, మత్స్యకారులు ప్రాణాలను లెక్కచేయకుండా కోట్లాదిమంది ప్రజలకు మంచి పోషక ఆహారాన్ని దేశానికి రాష్ట్రానికి వేల కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్న మత్స్యకారులకు బడ్జెట్ కేటాయింపుల్లో న్యాయంగా రావాల్సిన వాటా దక్కటం లేదు.కనీసం ఈ ఏడాదైనా 2026 - 27 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపుల్లో మత్స్య పరిశ్రమకు 5000 కోట్ల రూపాయలు కేటాయించడంతోపాటు పెండింగ్ ఎక్స్ గ్రేషియోకు చెల్లించాల్సిన 50 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని మత్స్యకారులకు న్యాయం చేయాలని దశలవారీగా ఆందోళనలు చేయాలని తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించింది.ఏ జిల్లాలో మంత్రులు/ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని...ఏ గేట్ టు గేదర్ / రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయాలని...ఏ మార్చి 17న హైదరాబాదు, ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలో మత్స్యకారులు బారీగా పాల్గొని జయప్రదం చేయాలని టీఎంమెక్స్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది...

ధన్యవాదాలతో
లెల్లెల బాలకృష్ణ, రాష్ట్ర ప్ర.కార్యదర్శి, టీఎంమెక్స్
ఫోన్ :- 9490098049

## మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు



**మందమర్రి, మార్చి 2, (సామాజిక తెలంగాణ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మందమర్రి ఏరియాలోని జీఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీపాదరావు చిత్రపటానికి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావు అని ఆయన ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా సమర్థ వంతంగా విధులు నిర్వహిం చారన్నారు. శ్రీపాదరావు జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏఐటియుసి జిఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి.రమణ, ఎస్ఓటు జిఎం. జిఎల్.ప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, సీఎంఓఏఐ జాయింట్ సెక్రెటరీ రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్



**ఆర్మూర్, మార్చి 02 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటార్ మూర్ లో ఆర్మూర్ నియోజకవర్గ దిశ దినపత్రిక ఇంచార్జ్ ఇట్టేడి మోహన్ రెడ్డి, అతని సోదరుడు సంజీవ్ రెడ్డి ల నాయనమ్మ ఇట్టేడి నర్సు బాయ్ ఇటీవల మృతి చెందగా,సోమవారం వారి కుటుంబాన్ని ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తనయ పైడి సుచరిత రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఆమె వయస్సు ఎంతవరకు ఉంటుందని అడిగారు. ఆమె వెంట అంకాపూర్ సురేష్ రెడ్డి, అంకాపూర్ విజయ్ రెడ్డి, మృతురాలి కుటుంబ సభ్యులు ఇట్టేడి సాయన్న, కోడళ్ళు రాజుభాయి, సత్తెమ్మ, సాయమ్మ, కూతుళ్లు యమున, మల్లవ్వ, యాళ్ల పద్మా రెడ్డి, మనుమరాళ్లు లావణ్య రెడ్డి, పద్మరెడ్డి, అనితరెడ్డి, రజితరెడ్డి, కావ్య రెడ్డి, హారికరెడ్డి, మిన్ను రెడ్డి, వాణి రెడ్డి తదితరులు ఉన్నారు.

## సత్యం గౌడ్ ను సన్మానించిన కోటపాటి



**ఆర్మూర్, మార్చి 02 (సామాజిక తెలంగాణ):** యూఏఈ పర్యటనలో ఉన్న ప్రవాస భారతీయుల హక్కులు సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహం నాయుడు సోమవారం దుబాయ్‌లోని షార్జా సిటీలో కలిగోట్ గ్రామానికి చెందిన,సత్యం గౌడ్ ను కలిసి సత్కరించడం జరిగింది.సత్యం గౌడ్ తెలంగాణ ప్రభుత్వం నియమించిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ సలహా మండలి సభ్యునిగా నియమింపబడిన సంగతి తెలిసిందే. మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన అనంతరం అనేక గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా గల్ఫ్ లో కార్మికుల సమస్యలపై సత్వరం స్పందిస్తున్న సత్యంగౌడ్‌ను అభినందించడం జరిగింది. కోటపాటితో పాటు ప్రవాస భారతీయుల హక్కులు సంక్షేమ వేదిక దుబాయ్ కో-ఆర్డినేటర్ జంగం బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్. బి. ఎ. సి. పి. ఎన్. ఎల్. ఎన్. రాజు పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు



**ఎస్ ఆర్ నగర్, మార్చ్ 2 (సామాజిక తెలంగాణ) :** తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్షలు సజావుగా సాగుతున్నాయి ఇందులో భాగంగా ఎస్సార్ నగర్ లో పలు కాలేజీలలో విద్యార్థిని విద్యార్థులు వేల సంఖ్యలో పరీక్షలు రాస్తున్నారు. ఎస్.ఆర్.నగర్ జోన్ ఎస్. బి. ఎన్. ఎల్. ఎన్ రాజు పర్యవేక్షణలో ఎస్.బి. సి. ఐ. వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత వలయంలో విద్యార్థులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ప్రశాంతంగా హాజరవుతున్నారు 9 గంటల సమయానికి ముందే 8గంటల 40 నిమిషాలకు పరీక్షా కేంద్రాలకు హాజరవ్వటం విశేషం ఎస్.బి. సి.ఐ వెంకటేశ్వర రెడ్డి ఆదేశాల మేరకుఎస్ ఆర్ నగర్ ఎస్.బి. బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ తామస్ ఉదయం నుంచే ఎస్ఆర్ నగర్ కుడలిలో ఉన్న అన్ని కాలేజీలను పరిశీలిస్తూ ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర పోలీసులు బందోబస్తును ఏర్పాట్లు చేశారు, ఈ సందర్భంగా పలువురు కాలేజీల యాజమాన్యం మాట్లాడుతూ ఈరోజు ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సమయానికి వచ్చి పరీక్షలు రాస్తున్నారంటే ఇది పూర్తిగా లా అండ్ ఆర్డర్ సహకారంతోనే అని పోలీస్ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఇంకా ఎస్ఆర్ నగర్ కూడలిలో కానిస్టేబుల్ రమేష్ పోలీస్ సిబ్బంది పలువు ట్రాఫిక్ ఎస్.ఐ.లు కానిస్టేబుల్స్ విధులు నిర్వహిస్తున్నారు.

# స్లిమ్ టచ్ ఫిట్నెస్ జోన్ జిమ్ ను ఘనంగా ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



**అమీర్పేట్, మార్చి 2 (సామాజిక తెలంగాణ) :** అమీర్పేట్ డివిజన్ దుర్గా నగర్ కాలనీలో ప్రోపరేటర్స్ మాతేటి కిరణ్ మాతేటి కీర్తి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కె.ఆర్ స్లిమ్ టచ్ ఫిట్నెస్ జోన్ జిమ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ విచ్చేసి రిబ్బన్ కట్ చేశారు పలు రకాల వ్యాయామాలు చేసి యువతను ఉత్తేజపరిచారు, జిమ్ ప్రోపరేటర్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి ఘనంగా శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందజేశారు. అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్ దర్గా చిన్నబ్బాయి పహిల్వాన్ విచ్చేసి జిమ్ రిబ్బన్ కట్ చేశారు ప్రొప్రైటర్స్ వీరికి శాలువాలతో ఘనంగా సన్మానించి పూల మొక్కలను అందజేశారు .అలాగే మాజీ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ ఐ హెచ్ ఆర్ సి ఐ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ వాడకట్టు శ్రీకాంత్ గుప్తాకు శాలువాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రోపరేటర్స్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ ఈరోజుల్లో యువత తప్పుదోవ పడకుండా ఆరోగ్యంగా ఉండాలని అప్పుడే మనిషి దృఢత్వంగ ఉంటాడని ప్రతి ఒక్కరూ వ్యాయామం తప్పనిసరిగా చేయాలని అప్పుడే మంచి ఆరోగ్యంగా ఉండగలుగుతారని అన్నారు. మరి ఈ స్లిమ్ టచ్ జిమ్ అమీర్పేట్ పరిసర ప్రాంతాల్లో ఉండటం చుట్టుపక్కల వారికి ఎంతో ఉపయోగకరమని యువత నుంచి వృద్ధులుదాకా అందరూ వచ్చి వ్యాయామం చేసుకోవచ్చని ప్రొప్రైటర్స్ కిరణ్ కీర్తికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనం శ్రీనివాస్, నాగరాజు, అమీర్పేట్ అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ జనరల్ మేనేజర్ గంగాధర్, జిమ్ టీం కిరణ్ కుమార్, బడా శ్రీనివాస్, రవీందర్, శివ, మల్లీ, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ కులస్తులకు 14 క్వింటాళ్ల గూడాల పంపిణీ



**ఆర్మూర్, మార్చి 02 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ పట్టణంలోని చిన్న బజార్ లో గల లక్ష్మీనారాయణ మందిరంలో క్షత్రియ సమాజ్ తాత్కాలిక అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి ప్రకాష్,బారడ్ గంగామోహన్ ఆధ్వర్యంలో క్షత్రియ కులస్తులకు 14 క్వింటాళ్ల అనుప గూడాలను సోమవారం పంపిణీ చేశారు. లక్ష్మీనారాయణ మందిరంలో ఉడికించిన గూడాలను మధ్యాహ్నం 3 గంటల నుంచి పంపిణీ ప్రారంభించారు. పట్టణంలోని క్షత్రియ కులస్తులందరూ వరుస క్రమంలో నిలబడి కౌంటర్ల వద్ద కుటుంబ సభ్యుల సంఖ్యను నమోదు చేసుకొని టోకెన్లు తీసుకున్నారు.మరో మూడు కౌంటర్లలో వరుస క్రమంలో టోకెన్లు ఇచ్చి గూడాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమ సమాజంలో 100 సంవత్సరాల నుంచి ఆనవాయితీగా హోలీ పండుగ సందర్భంగా గుడాలను పంపిణీ చేస్తారని చెప్పారు.ఆర్మూర్,పెర్కిట్ లోని క్షత్రియ కులస్తులందరూ తమ హక్కుగా భావించి సంఘానికి వచ్చి కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి గుడాలను తీసుకొని వెళ్తారన్నారు. వందల ఏళ్ల నుంచి వస్తున్న ఆచారాన్ని ప్రతి ఏడాది హోలీ పండుగ సందర్భంగా క్షత్రియులందరికీ గూడాలను పంపిణీ చేస్తామని చెప్పారు. ఏలాంటి పోలీస్ బందోబస్తు లేకుండా క్యూలైన్లలో నిలబడి క్షత్రియ కులస్తులు ప్రశాంతంగా గూడాలను తీసుకెళ్లడం మంచి సంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కాందేశ్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు పడాల్ గణేష్, వైద్య సంజయ్, యువజన సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు సాత్ పుతే సంతోష్,దుమాని నీరజ్, కోశాధికారి కర్తన్ విశాల్, ఎన్నికల అధికారి ధమాంకర్ రవీందర్, అల్జాపూర్ చంద్రప్రకాష్, సభ్యులు బాదం రాజ్ కుమార్, బాదం రాజేందర్, సంతని విజయ్, బారడ్ కిషోర్,సాత్ పుతే శ్రీనివాస్, బొబిడే గంగా కిషన్, గటడి సత్యనారాయణ, సంతనీ అశోక్, కర్తన్ రవి, దొండి ఈశ్వర్, గటడి రాజేష్, మాణిక్ ప్రవీణ్, బారడ్ బాలాజీ, ఎస్ జి రాము, శ్రీను రాజేష్, కర్తన్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్, నారాయణ పాఠశాలలో విద్యార్థి నేతృత్వంలో సమావేశం



**జూబ్లీహిల్స్, మార్చ్ 3 (సామాజిక తెలంగాణ) :** జూబ్లీహిల్స్ నారాయణ పాఠశాలలో విద్యార్థి నేతృత్వంలో సమావేశం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారే నాయకత్వంలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ సహ విద్యార్థులకు పాఠాలు బోధించడం ద్వారా నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను వివిధ రంగాల్లో ప్రదర్శించారు. ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ప్రయోజనాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన వారు విద్యార్థుల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు నాయకత్వం, సమన్వయం, బాధ్యత వంటి లక్షణాలను అభివృద్ధి చేసుకుంటారని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థి తమ పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించారు. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమములో చీఫ్ గెస్ట్ డాక్టర్ విజయ ప్రసన్న, ఎస్ ఎన్ జోన్ ఏ.జీ.ఎం శ్రీనివాస్ రెడ్డి, ఆర్ & డి హెడ్ శర్వాణి, ఈ చాంప్ కో-ఆర్డినేటర్ ఫర్జానా, ఈ కిడ్స్ కో - ఆర్డినేటర్ రష్మిక ప్రిన్సిపల్ రాజశేఖర్ రెడ్డి, ఈఛాంప్స్ వైస్ ప్రిన్సిపల్, ప్రోజా, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపల్స్ ప్రదీప్తి, అకాడమిక్ డీన్ గిరీష్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గిరిజన నిధులు దుర్వినియోగం అయితే న్యాయ పోరాటం తప్పదు ప్రజలు



**ఏన్కూర్, మార్చ్ 03 (సామాజిక తెలంగాణ న్యూస్) :** తెలంగాణ లో షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధుల (ఎస్టి-హెచ్డిఎఫ్) చట్టం-2017 ప్రకారం ఒక గ్రామం మొత్తం జనాభాలో కనీసం 40% కంటే తక్కువ గిరిజనులు ఉంటే ఆ నిష్పత్తి ప్రకారం నిధులు ఖర్చు చేయాలి. కానీ ఏన్కూర్, గార్ల ఒడ్డు రెండు గ్రామాల్లో కలిపి 21.27% మాత్రమే ఉన్నారు. ఆ నిష్పత్తి ప్రకారం గిరిజనులకు ఉపయోగ పడే విధంగా నిధులు విడుదల చేయాల్సి ఉన్నది. ఎస్టి-ఎస్డిఎఫ్ చట్టం లోని సెక్షన్ 14 ప్రకారం మిగిలిన నిధులను ఇతర అవసరాలకు ఉపయోగించు కోకుండా వచ్చే సంవత్సరం బడ్జెట్ లో కలిపి గిరిజనుల కే ఉపయోగించాలి. కానీ వందకు వంద శాతం గిరిజన జనాబా ఉన్న గ్రామాల్లో ఎస్టి-ఎస్ డి ఎఫ్ నిధుల తగినంత గా ఉపయోగించుట లేదు. అందువల్ల గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందలేక పోతున్నాయి. గిరిజనులు ప్రశ్నించే తత్వం లేక పోవుట వల్ల, అధికారులు గుత్తే దారులు కలిసి గిరిజనుల భాగస్వామ్యం లేకుండానే ఈ నిధులు అన్నీ గిరిజనేతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ విధంగా గిరిజనులకు తీరని అన్యాయం జరుగుతున్నది. ఎస్టి-ఎస్ డి ఎఫ్ చట్టం లోని సెక్షన్ 23 ప్రకారం చట్టం ఉల్లంఘించిన వారిపై కఠిన చర్య తీసుకోవాల్సి ఉన్నది. ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధి తో పనిచేసినవాడు మాత్రమే సాధ్యం అవుతది. ఒక గార్ల వడ్డు గ్రామంలో గిరిజన జనాభా శాతం చాలా తక్కువగా ఉన్నది విచ్చేదారులకు లాభం చేకూర్చేందుకు ఎస్టి-ఎస్డిఎఫ్ నిధులు అక్కడ అంత పెద్ద మొత్తం ఇచ్చి గిరిజనులకు అన్యాయం చేస్తున్నారు నిధుల దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అవి గిరిజన నిధులు గిరిజన నిధులు దుర్వినియోగం అయితే చట్ట ఉల్లంఘన కింద న్యాయస్థానాన్ని ఆశ్రయించి ప్రజలందరూ కలిసి న్యాయపోరాటం చేస్తామని స్థానిక ప్రజలు ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతమైనటువంటి ఏనుకూరులో గ్రామ గిరిజన ప్రాంతాలలో ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ గిరిజనేతరులు ముత్యాదారులు అధికారులు ప్రతి గ్రామంలో ఉన్న గిరిజంలో ఉన్నటువంటి పర్సంటేజ్ ని బట్టి వాళ్లకు నిధులు కేటాయించాలని గిరిజనుల భాగస్వామ్యం లేకుండా నిధులను తమకు ఇష్టం వచ్చినట్టుగా ఓట్ల కోట్ల రూపంలో ఎలా కేటాయిస్తారని అక్కడున్నటువంటి స్థానిక గిరిజన ప్రజలు భీమా వ్యక్తం చేస్తున్నారు. గిరిజనుల హక్కులను హరింప చేస్తూ గిరిజనుల యొక్క ప్రాంతాలలో కూడా గిరిజనులకు అందాల్సిన ఫలాలను అందనివ్వకుండా గుత్తేదారులు అధికారులు కలిసి చేస్తున్నటువంటి అన్యాయాన్ని గిరిజనులు ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని ఏజెన్సీ ప్రాంతాల్లో నిధులు ఏ గ్రామాలలో ఎంతమంది గిరిజనులు ఉన్నారు. సమానంగా నిధులను ఏర్పాటు చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు గిరిజనుల నిధులను దుర్వినియోగం చేస్తూ పక్కదారి పట్టిస్తూ అధికారులు గుత్తేదారులు కలిసి తమకు ఇష్టం వచ్చినట్టుగా నిధులను తమ ఏరియాలకు మళ్లించుకొని చట్ట ఉల్లంఘన చేస్తే చట్ట ఉల్లంఘన కింద న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తానని అక్కడున్న గిరిజన ప్రజలు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జూలూరుపాడు హై స్కూల్లోఎఫ్ ఎల్ ఎన్ 2.0 కాంపిటీషన్



**జూలూరుపాడు, మార్చి 02 (సామాజిక తెలంగాణ) :** ఈరోజు జూలూరుపాడు హై స్కూల్ నందు మండల స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ 2.0 కాంపిటీషన్ నిర్వహించబడింది అందులో భాగంగా ఎంపీపీ ఎస్ ఎర్ర తండా పాఠశాల నుండి 5వ తరగతి విద్యార్థిని జాటోత్ తేజస్విని మొదటి బహుమతి సాధించడం జరిగింది అదేవిధంగా రెండో తరగతి నుండి హలావత్ యోగేష్ బహుమతి పొందడం జరిగింది వీరిని మండల విద్యాశాఖ అధికారి బానోత్ జుంకీలాల్ గారు మరియు పాపుకొల్లు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మీరా సాహెబ్ అదేవిధంగా జూలూరుపాడు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లక్ష్మీ నరసయ్య గారు విద్యార్థులను షీలతో సత్కరించడం జరిగింది ఇందులో భాగంగా ఎంఈఓ గారు మాట్లాడుతూ విద్యార్థులను ఇలాంటి కాంపిటీషన్లో బహుమతులు సాధించడానికి కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు భానోత్ శ్రీను గారిని అదేవిధంగా ఉషశ్రీ మేడం కు శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## కమనీయం రమణీయం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం




**జగిత్యాల, మార్చి 2 (సామాజిక తెలంగాణ) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలోని అత్యంత పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు హోలీ పండుగకు మూడు రోజుల ముందునుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామస్తులు, దాతల సహకారంతో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మూడురోజులుగా లోకకళ్యాణం కోసం నిర్వహించిన యజ్ఞానికి ఖానాపూర్ వాస్తవ్యులు యజ్ఞ అర్చకులు చక్రపాణి అగమనరసింహమూర్తి చార్యుల కరస్పర్శతో పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఆలయంలో బలిహరణ కార్యక్రమాలు జరిపి, స్వామివారిని ప్రత్యేక పల్లకిలో బజాబజంత్రులతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. కళ్యాణ మండపంలో పంచామృత అభిషేకాలు వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మలకు శాస్త్రోక్తంగా కళ్యాణం జరిపించారు. కళ్యాణం అనంతరం మహిళలు ఓడిభియ్యం సమర్పించి భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ కమిటీ, అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదం వడ్డించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తరి రామనుజం, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య, యామపూర్ సహకార సంఘ మాజీ చైర్మన్ అంకతి రాజన్న, మాజీ సర్పంచ్ సున్నం నవ్యశ్రీ, మాజీ ఎంపిటిసీలు దేశెట్టి మమత, పెంట లక్ష్మీ, అర్చకులు మంత్రరాజం శ్రీనివాస్ చార్యులు, మంత్రరాజం జానకిరామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణ చార్యులు, సాముజి నవీన్ చార్యులు, నాయకులు సున్నం సత్యం, పెంట లింబద్రి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్, పోతరాజు శివరాజం, దేశెట్టి రాజారెడ్డి, గుజ్జె గంగాధర్, లోక సురేష్, అరె రమేష్, గుమ్మల నరేష్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొబ్బజి లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యక్షుడు రాదరపు రవి, కోశాధికారి అరె లింగరెడ్డి, రైటర్ రెడ్డవేన లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు



**జగిత్యాల, మార్చి 02 (సామాజిక తెలంగాణ):** జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్, ప్రజాబంధువు దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ప్రజాసేవలో ఆయన చూపిన నిబద్ధతను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఖుతుబుద్దీన్ పాషా, మల్లాపూర్ మండల ఫిషెర్మెన్ అధ్యక్షుడు రొద్ద రాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోడిమ్యాల దీపక్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, ఎన్నెడ్ల రాములు, కల్లెడ గంగాధర్, ఎండి జాఫర్, తోగిటి నాగరాజు, బైండ్ల శ్రీకాంత్, ఎండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.


## పిల్లలకు మానసిక ఆరోగ్యము అవసరం

### జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య



**మంచిర్యాల, మార్చి 2, (సామాజిక తెలంగాణ):** పిల్లలకు మానసిక ఆరోగ్యము అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత కార్యాలయాల భావన సముదాయంలోని జిల్లా అదనప కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత, వైద్య శాఖ అధికారులతో కలిసి కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులనుఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలలో మానసిక పరివర్తన కలుగజేయడం,ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడం, పౌష్టికాహారము, జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోవడం అలవాటు చేయాలని తెలిపారు.మానసిక ఆరోగ్యంలో భాగంగా ఎలాంటి సందేహాలున్న 14416 నంబర్ లో సంప్రదించినట్లయితే ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురవుతున్నా, పరీక్షలకు భయపడుతున్న ఉచిత కౌన్సిలింగ్ ద్వారా టెలిమేడ్ మానస్ కార్యక్రమంలో భాగంగా సేవలు పొందవచ్చని తెలిపారు. 8ఆర్ బి ఎస్ కే బృందాల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలలో పరీక్షలు జరిగే కేంద్రాలలో అవగాహనకార్యక్రమాలను ప్రదర్శించడం జరుగుతుందని, విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా. ఏ ప్రసాద్, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, సంపత్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కవెంకటేశ్వర్, జిల్లాలోని ఆర్ బి ఎస్ కే వైద్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశాల అప్లికేషన్ గడువు పెంపు




**పెబ్బేరు, మార్చ్ 02 (సామాజిక తెలంగాణ) :** రాష్ట్రంలో తెలంగాణ మోడల్ స్కూల్ లో వివిధ తరగతుల ప్రవేశాల ఆన్లైన్ అప్లికేషన్ గడువును పెంచినట్లు పెబ్బేరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తూర్పుంటి నరేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెబ్బేరు పట్టణంలో గల తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతిలో 100 సీట్లకు అదేవిధంగా ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు గాను ప్రవేశ పరీక్ష దరఖాస్తు తేదీని ఈ నెల 10 వరకు పొడిగించినట్లు వారు తెలిపారు. ఆసక్తి, అర్హత గల విద్యార్థులు సమీప ఆన్లైన్ కేంద్రం వద్ద దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్



**భువనగిరి, మార్చ్ 2 (సామాజిక తెలంగాణ) :** 22వ వార్డు పరిధిలోని ఇందిరానగర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేసి పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం మరియు గర్భిణీ స్త్రీలకూ ఇచ్చే ఆహారాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ మాట్లాడుతూ పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకూ ఇచ్చే ఆహారం నాణ్యతలో రాజి పడొద్దని, ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పిల్లలకు బాలామృతం మరియు గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నిధులు పెంచి ఎంతో మేలు చేసిందని, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు అంగన్వాడీ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పడం వారికి పిల్లల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనమని, అలాగే త్వరలోనే సొంత అంగన్వాడీ బిల్డింగులను మంజూరు చేస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అనంతరం ఓంకార్ యూత్ బిల్డింగ్ మరియు మహిళా భవనం కి ప్లాన్ కొరకు అధికారులను పిలిపించి కొలతలు తీయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుషపాక బిక్షపతి, కోళ్ల ప్రవీణ్, బట్టు ఉమా మహేశ్వర్, జాలిగం శివ, బట్టె వరుణ్, బుషపక సంతోష్, దినేష్, కోళ్ల సాయి, బందెల ప్రసన్న, భువన్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం ముందస్తు ప్రణాళిక



**మంచిర్యాల, మార్చి 2, (సామాజిక తెలంగాణ) :** మంచిర్యాల జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అన్ని శాఖల అధికారుల బృందం రాబోయే గోదావరి పుష్కరాల 2027 ఏర్పాట్లను అంచనా వేయడానికి సోమవారం జైపూర్ మండలంలోని వేలాల గోదావరి ఘాట్లను,శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి గోదావరి నది ప్రాంతంలో దారి, ప్రస్తుత రహదారుల విస్తరణ, భక్తులకు సరైన మార్గంలో బయటకు వెళ్లేందుకు ప్రత్యేకమైన రోడ్లను ఏర్పాటు చేయడం, తగినన్నీ స్నాన ఘాట్లు, వేదికలు, భక్తులకు ఆశ్రయాలు, స్నానపు గదులు, దుస్తులు మార్చుకునే గదుల నిర్మాణం, పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన భూమిని అంచనా వేయడం లాంటి ముందస్తు ప్రణాళికల రూపకల్పన చేశారు. శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ సందర్శన కోసం పుష్కర సమయంలో భక్తులకు సరైన ప్రవేశం మరియు నిష్క్రమణకు తగినంత స్థలం ఉండేలా చూసేందుకు ఆలయ సముదాయం, చుట్టుపక్కల ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వెంకటేశ్వర్లు, ఎస్ ఐ రాజశేఖర్, ఎంపీడీఓ సత్యనారాయణ, తహసీల్దార్ వనజా రెడ్డి, సర్పంచ్ దేగ స్వప్న నగేష్, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ విద్యాసాగర్, ఈఓ రమేష్ (ఎండోమెంట్), ఎఇ మనోహర్, ఉప సర్పంచ్ సుందిల్ల రాజలింగు, పిఎస్ రాకేష్ మెడికల్ ఫిషరీస్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మలగుడి శివాలయంలో ప్రత్యేక పూజలు

### జమ్మికుంట ప్రజల ఆయురారోగ్యాలకు ప్రార్థించిన చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్





జమ్మికుంట, **మార్చి 2, (సామాజిక తెలంగాణ) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని బొమ్మలగుడి శివాలయంలో అన్నపూర్ణ సేవాసమితి వారి ఆహ్వానం మేరకు మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆశీర్వాదంతో జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పట్టణ ప్రజల సంక్షేమం, శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ కౌన్సిలర్లు చందా రాజు, చింతల శ్రీనివాస్, దిడ్డి రాము, మాచెర్ల రాజు,ప్రముఖులు బచ్చు భాస్కర్, సుంకరి రమేష్ తదితరులు పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం పొందారు. అలాగే అన్నపూర్ణ సేవాసమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఎస్సీ స్మశాన వాటిక విషయంపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ మందా. కరుణ



**కాకతీయ, బోనకల్, మార్చి 2, (సామాజిక తెలంగాణ) :** మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్,కు దళిత స్మశాన వాటిక ఆక్రమణకు గురైనదని స్మశాన వాటిక నుంచి అడ్డంగా దారులు తీశారని స్మశాన వాటికకు అద్దులు గుర్తించాలని గతంలో తాసిల్దార్ కు వినతి పత్రం కూడా అందజేశామని విషయాన్ని తాసిల్దార్ రమాదేవి స్పందించలేదని వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్నిఅందజేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్దురిశెట్టిఅనుదీప్,మాట్లాడుతూ. వెంటనే స్పందించి స్మశాన వాటిక సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు ఇరుగు జానేష్, పదో వార్డు మెంబర్ ముత్తారం రవి, ముత్తరపు దేవస్వామి, ముత్తరపు చందు, ఇరుగు ఏసుపాదం, మంద సత్యానందం, కొత్తపల్లి జాను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు



**(కరీంనగర్ జిల్లా బ్యూరో) మార్చి-2 సామాజిక తెలంగాణ ప్రతినిధి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో గల శ్రీపాదరావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్,అడిషనల్ కలెక్టర్లు,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పలువురు అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఘనంగా స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు, జయంతి వేడుకలు







**జమ్మికుంట, మార్చి 2, (సామాజిక తెలంగాణ) :** సోమవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని శివాలయం బొమ్మల గుడిలో స్వర్గీయ శ్రీపాదరావు, 89వ, జయంతి సందర్భంగా మహా అన్నదానం, చేయడం జరిగింది. అనంతరం గాంధీ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి రమేష్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీపాదరావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో 1935 మార్చి 2 లో జన్మించి వారు పదవ తరగతి వరకు మంథని లో పూర్తిచేసి ఉన్నత విద్య కోసం హైదరాబాద్ చేరారు, ఆ తర్వాత అదిలాబాదులో పంచాయతీ ఇన్స్పెక్టర్ గా పని చేశారు, పంచాయతీ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు గ్రామ పరిపాలనపై స్పష్టమైన అవగాహన కలగడంతో పేద ప్రజలకు ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో నాగపూర్‌లో న్యాయ శాస్త్రం చదివి న్యాయవాదిగా సేవలందించారు. రైతు కష్టాలు పల్లె ప్రజల ఆవేదనలు ఆయనకు ప్రత్యక్ష అనుభవాలయ్యాయి. రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన లేనప్పటికీ ఆప్రాంత ప్రజలు శ్రీపాదరావు, నాయకత్వాన్ని కోరగా, ఆయన వరుసగా రెండుసార్లు సర్పంచ్ గా ఎన్నికై, మహదేవ్పూర్ సమితి అధ్యక్షుడిగా, మంథని ల్యాండ్ మార్ట్ గేజ్ బ్యాంకు చైర్మన్‌గా పనిచేశారు. ఈ దశలోనే ఆయన ప్రజా నాయకుడిగా ఒక్కో మెట్టు పైకి ఎదిగి 1983లో తెలుగుదేశం ప్రభంజనం మధ్య కాంగ్రెస్ అభ్యర్థిగా మంథని నుంచి పోటీ చేసి విజయం సాధించడం సాధారణ విషయం కాదు, ప్రజల విశ్వాసం ఆయనకు రాజకీయ బలంగా మారింది. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై మంథని నియోజక వర్గం అభివృద్ధికి నిబద్ధతతో కృషిచేసి రహదారులు, సాగునీటి సదుపాయాలు విద్యాసంస్థలు, సంక్షేమ పథకాలు, ఇలా ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి మంథని రూపురేఖలు మార్చారు. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయనకు లభించిన అత్యున్నత గౌరవం అని చెప్పక తప్పదు. అదేవిధంగా ఈ ప్రాంతం నుండి ఎంతోమందికి రాజకీయ గురువుగా వారు చిరస్థాయిగా నిలిచిపోయారు. వారి అడుగుజాడల్లో వారి కుమారులైన ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు, తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరముగా శ్రమిస్తూ సేవలందిస్తున్న దుద్దిల్ల కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు సారంగపాణి, ఫిషరీష్ రాష్ట్ర కమిటీ సభ్యులు పింగిలి రాకేష్, మరియు జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్స్ చందారాజు, దిడ్డి రాము, ఒగ్గు రమేష్, మాచర్ల రాజు గౌడ్, కుతాడి తిరుపతి, పాతకాల మౌనిక, అనిల్, యాట్ల సునీత, అశోక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎండి సలీం, ఎగ్గని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజ్, ఎండి సజ్జు, పంజాల అజయ్, పాతకాల రమేష్, శ్రీకాంత్, దొడ్డే సదానందం, రాజు, పవన్, ప్రవీణ్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత, అజాత శత్రువు మాజీ సభాపతి శ్రీ పాదరావు - రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, మార్చి 2, (సామాజిక తెలంగాణ) :** సోమవారం శ్రీపాద రావు జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి ఆయన చేసిన సేవలను, పని తీరును తెలుగుదేశం పార్టీ స్థాపకుడు, నాటి ముఖ్యమంత్రి ఎన్. టి.రామారావు కొనియాడారని అన్నారు. సర్పంచ్ స్థాయి నుండి సభా పతి స్థాయికి ఎదిగిన గొప్ప నాయకుడు మన జిల్లా వాసి కావడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఎల్లంపల్లి ప్రాజెక్టు కు శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు గా నామకరణం చేయడం జరిగిందని అన్నారు. శ్రీ పాద రావు వారసుడిగా రాజకీయాల్లో అడుగిడిన మంత్రివర్యులు శ్రీధర్ బాబు కూడా రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తూ , పరిశ్రమల స్థాపనకు లక్షల కోట్ల రూపాయలు విదేశీ పెట్టుబడులు తెస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని రామగుండంలో తమ పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, నగరపాలక సంస్థ ఎస్ ఇ గురువీర, ఇ ఇ రామన్, డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు గోదావరిఖని బస్ స్టాండ్ ఎదుటగల శ్రీ పాద రావు విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**-శాఖల వారీగా సమీక్షిస్తా.**

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.**

**(కరీంనగర్ జిల్లా బ్యూరో) మార్చి-2 (సామాజిక తెలంగాణ ప్రతినిధి) :** ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వెను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వంటి అంశాలను సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 345 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖలవారికి బదిలీ చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్ ఎస్టిపిపి ఈడిపై తప్పుడు ప్రచారం సరికాదు





**మంచిర్యాల, మార్చి2, (సామాజిక తెలంగాణ):** జైపూర్ మండల కేంద్రంలోని ఎస్‌టి పి పి ఉన్నత అధికారుల మధ్య కోల్డ్ వార్ కాస్త రచ్చ రచ్చగా మారనుంది. ఇటీవల ప్లాంట్ ఈడి పై ప్రింట్ మీడియాలో జరుగుతున్న కథనాలే దీనికి సాక్ష్యం. నిష్పక్షపాతంగా పనిచేస్తున్న ప్లాంట్ ఈడిపై తప్పుడు ప్రచారం సరికాదని కొందరు అంటున్నారు. సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సమయంలో ఉన్నత అధికారిపై సంస్థలోని చీడపురుగుల లోపాయ ఒప్పందాల ద్వారా విషపూరిత ప్రచారం చేయడం సముచిత అభిప్రాయం కాదని మరికొందరు అంటున్నారు. వృత్తిపరమైన విభేదాలు ఏమైనా ఉంటే సంస్థ ద్వారా ఎదుర్కోవాలని సింగరేణిలోని ఉన్నత అధికారులు కొందరు సూచిస్తూ... అబద్ధపు కథలను సృష్టించడం మంచిది కాదని హితవు పలికారు. ఒక ప్రధాన ప్రింట్ మీడియా... ఇలా అనవసరపు కథనాలు ప్రచురితం చేయడం పట్ల ఆవేదన పడుతున్నారు. ఇది మంచి సంస్కృతి కాదని ఇలాంటి తప్పుడు కథనాలను సృష్టించిన వ్యక్తులను మీడియా ప్రోత్సహించ వద్దని విజ్ఞప్తి కూడా చేస్తున్నారు. జైపూర్ ఎస్టీపిపీ లో గత పది నెలల కిందట ప్లాంట్ ఈడిగా నూతన అధికారి బాధ్యతలు చేపట్టారు. విధి నిర్వహణలో సంస్థ అభివృద్ధి కోసం తను అమలుపరిచే కఠినమైన ప్రవర్తనా నియమావళి కొంతమంది అధికారులకు ఇబ్బందికరంగా మారింది. అసలు విషయం ఏమిటంటే కొందరు అధికారులు పవర్ ప్లాంట్‌లో దీర్ఘకాలికంగా విధులు నిర్వహిస్తున్నారు. ఇంకేముంది స్థానిక రాజకీయ నాయకుల పరిచయాలు, మీడియా ప్రతినిధుల పరిచయాలను ఆసరాగా చేసుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ.. వారి కన్నా పై అధికారి ఈడి మీద ఆజమాయిషి చెలయించాలని కుట్రలు పన్నుతున్నారని నమ్మ తగిన సమాచారం. ఈ క్రమంగానే తప్పుడు అభియోగాలు మోపుతూ... ఈడి స్థాయి అధికారి ఆధార్ కార్డు తో సహా అనవసరపు వివరాలు బయటకు తీసుకవచ్చి ఓ ప్రధాన ప్రింట్ మీడియాలో సృష్టించిన కథనమే సాక్ష్యం. దీనివలన సింగరేణి సంస్థ పరువును రచ్చ కీడుస్తున్నారని మండల వ్యాప్తంగా పెద్ద చర్చ కొనసాగుతుంది. సంస్థ అభివృద్ధికి తోడ్పడవలసిన ఉన్నత అధికారులు సైతం దిగజారిపోయి సింగరేణి సంస్థ ప్రతిష్టకు అంభంగం కలిగించినందుకు, సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకొని వారిపై ఎలాంటి చర్యలు చేపడుతుందా అని వేచి చూడాల్సిందే!. మండలం మొత్తం ప్రశ్నించే ప్రశ్న ఏమిటంటే ప్లాంట్ ఈడి స్థాయి అధికారి నియామకానికి సంబంధిత విద్యార్హత, అనుభవం, నాయకత్వ నైపుణ్యం, ప్రాజెక్టు మేనేజ్మెంట్ నైపుణ్యం, నిర్ణయాధికారం, పూర్తిస్థాయి బ్యాక్ గ్రౌండ్ చెకింగ్ వివిధ అంశాలను చూడకుండా ప్లాంటుకు అధిపతిగా నియమిస్తారా?. ఇలాంటి తప్పుడు కథలు అల్లుతున్న అధికారులకు సంస్థపరంగా తగిన శిక్ష ఖాయమని కొందరు ఇప్పటికే హెచ్చరిస్తున్నారు. ప్లాంట్ లోని కొందరి అధికారుల కుట్రలు, కుతంత్రాలు, వారి చీకటి బాగోతాలు వెలుగులోకి అతి త్వరలో బట్టబయలు కానున్నాయి.

## జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలి

### కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు



**జమ్మికుంట, మార్చి 2, (సామాజిక తెలంగాణ) :** కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన చిత్రా మిశ్రా ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కోకన్వీనర్, జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఫెడరేషన్ డైరీని కలెక్టర్ కు అందించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గాదె కరుణాకర్ రావు, నరేందుల ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, నాయకులు సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ




**పాపన్నపేట, మార్చి 2, (సామాజిక తెలంగాణ) :** ఏడుపాయల వనదుర్గా మాత సన్నిధిలో సోమవారం వన దుర్గ మాత అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిలో ప్రతిష్టించారు అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి పల్లకి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించరు పల్లకి సేవ భక్తుల జయ జయ ధ్యానాలతో ఆలయం నుండి మొదలుకొని రాజగోపురం మీదుగా ఈశ్వరాలయం వరకు వెళ్లి తిరిగి ఆలయ సన్నిధికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, మరియు భక్తులు పాల్గొన్నారు.

## రెడిమిక్స్ ప్లాంట్లను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



**శంషాబాద్, మార్చి 2, (సామాజిక తెలంగాణ) :** అనుమతి లేకుండా నిర్వహి స్తున్న రెడి మిక్స్ ప్లాంట్లను సోమవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. కొత్వాల్ కూడా రెవెన్యూ పరిధిలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన రెడిమిక్స్ ప్లాంట్లతో ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఉన్నత అధికారులకు కొందరు ఫిర్యాదు చేయడం చేసినట్లు వివరించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో శంషాబాద్ ఆర్ఐ కృష్ణ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది కొత్వాల్ గూడ రెవెన్యూ పరిధిలోని రెడి మిక్స్ ప్లాంట్లను స్వీట్ చేశామని తెలిపారు. అనుమతి లేకుండా ప్లాంట్లను కొనసాగిస్తే చర్యలు తప్పవని శంషాబాద్ తాసిల్దార్ రవీందర్ దత్ హెచ్చరించారు.

## సీఐ ఇంద్రెస్ట్ సీనా రెడ్డి ప్రవర్తన పై పరిశీలనకు ఆర్డర్స్ జారి



గోదావరిఖని, **మార్చి 2, (సామాజిక తెలంగాణ) :** మానవ హక్కుల కమిషన్ విచారణ ఆర్డర్స్ జారీ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గోదావరిఖనిలో వరుస వివాదాలకు జరుపుకుంటున్న నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించడం వ్యక్తిగతంగా దూషించడం బహిరంగంగా వ్యవహారం బిజెపి నాయకుడు సంజీవ్ కుమార్ గతంలో తెలంగాణ హ్యూమన్ రైట్స్ కమిషనర్ తెలియజేశారు. సంజీవ్ కుమార్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన కమిషనర్ వచ్చేనెల 27న కమిషన్ ముందుకు హాజరు కావాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ సిపికి ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను డాక్టర్ జస్టిస్ షమీంఅత్తర్ జారీ చేశారు. ఈ వ్యవహారం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## టెక్నాలజీని అందిపుచ్చుకొని సైన్స్‌లో పట్టు సాధించాలి

**-శాగాపూర్ గ్రామ సర్పంచ్ నికిత**






**పెబ్బేరు, మార్చి 02 (సామాజిక తెలంగాణ) :** విద్యా వ్యవస్థలో ప్రస్తుతం టెక్నాలజీని అందిపుచ్చుకొని సైన్స్ విభాగంలో పట్టు సాధించాలని పెబ్బేరు మండలం ఏటిగడ్డ శాగాపూర్ గ్రామ సర్పంచ్ కేవన్ నికిత అన్నారు. సోమవారం షాగాపూర్ గ్రామంలోని ప్రగతి విద్యాలయంలో సర్ సివి రామన్ జయంతి సందర్భంగా నిర్వహించిన సైన్స్ డే కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాల సైన్స్ ప్రాజెక్టులు ఆవిష్కరించారు. సర్పంచ్ చేతులమీదుగా విద్యార్థిని విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తాను వైద్య విద్యార్థిగా ఉన్నత విద్యను అభ్యసిస్తూ, రాజకీయాల్లోకి వచ్చి గ్రామ సర్పంచ్ గా ఎన్నికవ్వడం జరిగిందని, విద్యా విభాగంలో తాను అనేక ప్రయోగాలు చేస్తూ ఉంటానని వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు చదవును ఇష్టంతో చదవాలని అప్పుడే కష్టమనిపించకుండా, ఉన్నత విద్య వైపు పయనిస్తారని సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ భీమ్ సాగర్, ప్రిన్సిపాల్ రిజ్జో బాబు, హెచ్ఎం బీసన్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన ఈదన్న హోటల్ ను పరిశీలించిన

**గ్రామ సర్పంచ్ పి.వినోద్ కుమార్, ఉప సర్పంచ్ డి.తిమ్మప్ప, గ్రామ పంచాయతీ సెక్రటరీ సుభావతి, జిపిఓ పరుశరామ్**





జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) మార్చి 02 : మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో గ్యాస్ లికేజ్ కావడం వల్ల ఈదన్న హోటల్ మంటలు వ్యాపించి దగ్ధం కావడం జరిగింది.విషయం తెలుకున్న గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,గ్రామ అధికారులు వెళ్లి హోటల్ ను పరిశీలన చేసి భాదితులతో మాట్లాడి ఈ విషయాన్నీ పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి భాదితులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎనిమిదివ వార్డు మెంబెర్ రంగస్వామి, జగన్నాధం, తిమ్మప్ప, వెంకట్రాములు, రామాంజనేయులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో యువతరం తిరుపతికి ఘన సన్మానం

**యువతరం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షునికి ఘన సన్మానం**



**మంచిర్యాల, మార్చి 2, (సామాజిక తెలంగాణ) :** యువతరం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు యువతరం తిరుపతి 33వ సారి రక్తదానం చేసిన సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి సభ్యులు సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం సభ్యులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితమే యువతరం అనే స్వచ్ఛంద సంస్థ స్థాపించి ఇప్పటివరకు 6000 మందికి రక్తదానం సమకూర్చి ఆదుకున్న మానవతవాదిగా తిరుపతిని కొనియాడారు. ఈ సమాజంలో ఎలాంటి అవగాహనలేని సమయంలోనే యువతను చేరదీసి రక్తదానంపై ఉన్న అపోహలను తొలగిస్తూ రక్తదానం చేసేలా అనేక మందిని చైతన్యవంతులను చేసి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచాడని తిరుపతిని ఉద్దేశించి అన్నారు.తను రాబోవు రోజుల్లో సమాజానికి మరింత సేవ చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా తమవంతు సహాయం చేసే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి రాజన్న చారి, రాసమల్ల రాజేశ్వరి, వేముల అశోక్, గుమ్ముల శ్రీనివాస్, వేల్పుల మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## 22వ డివిజన్ చైతన్యపురి కాలనీలో RFCL (CSR)లో భాగంగా స్కూల్ బ్యాగ్స్ మరియు బుక్స్ పంపిణీ కార్యక్రమం

**- కార్పొరేటర్ కన్నూరి భాగ్యలక్ష్మి శంకరన్న**



గోదావరిఖని, వ**మార్చి 2, (సామాజిక తెలంగాణ) :** ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకి స్కూల్ బ్యాగ్స్ మరియు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు RFCL HR డిపార్ట్మెంట్ వెంకటరెడ్డి 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, చైతన్యపూరి కాలనీ సొసైటీ అధ్యక్షులు ఇరుకుళ్ళ సంతోష్ సంపత్, మరియు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజనులు నిధులు గిరిజనులు ఎక్కువ ఉన్న గ్రామాలలో ఖర్చు పెట్టాలి

**యం హెచ్ డి ఉమ్మడి జిల్లా యువసేన అధ్యక్షులు నరేష్**







**ఏన్కూర్, మార్చ్ 02 (సామాజిక తెలంగాణ) :** తెలంగాణ లో షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధుల (ఎస్టి-హెచ్డిఎఫ్) చట్టం-2017 ప్రకారం ఒక గ్రామం మొత్తం జనాభాలో కనీసం 40% కంటే తక్కువ గిరిజనులు ఉంటే ఆ నిష్పత్తి ప్రకారం నిధులు ఖర్చు చేయాలి. కానీ ఏన్కూర్, గార్ల ఒడ్డు రెండు గ్రామాల్లో కలిపి 21.27% మాత్రమే ఉన్నారు. ఆ నిష్పత్తి ప్రకారం గిరిజనులకు ఉపయోగ పడే విధంగా నిధులు విడుదల చేయాల్సి ఉన్నది. ఎస్టి-ఎస్డిఎఫ్ చట్టం లోని సెక్షన్ 14 ప్రకారం మిగిలిన నిధులను ఇతర అవసరాలకు ఉపయోగించు కోకుండా వచ్చే సంవత్సరం బడ్జెట్ లో కలిపి గిరిజనులకే ఉపయోగించాలి. కానీ వందకు వంద శాతం గిరిజన జనాబా ఉన్న గ్రామాల్లో ఎస్టి-ఎస్ డి ఎఫ్ నిధుల తగినంత గా ఉపయోగించుట లేదు. అందువల్ల గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందలేక పోతున్నాయి. గిరిజనులు ప్రశ్నించే తత్వం లేక పోవుట వల్ల, అధికారులు గుత్తే దారులు కలిసి గిరిజనుల భాగస్వామ్యం లేకుండానే ఈ నిధులు అన్నీ గిరిజనేతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ విధంగా గిరిజనులకు తీరని అన్యాయం జరుగుతున్నది. ఎస్టి-ఎస్ డి ఎఫ్ చట్టం లోని సెక్షన్ 23 ప్రకారం చట్టం ఉల్లంఘించిన వారిపై కఠిన చర్య తీసుకోవాల్సి ఉన్నది. ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధి తో పనిచేసినవాడు మాత్రమే సాధ్యం అవుతది. ఒక గార్ల వడ్డు గ్రామంలో గిరిజన జనాభా శాతం చాలా తక్కువగా ఉన్నది విచ్చేదారులకు లాభం చేకూర్చేందుకు ఎస్టి-ఎస్డిఎఫ్ నిధులు అక్కడ అంత పెద్ద మొత్తం ఇచ్చి గిరిజనులకు అన్యాయం చేస్తున్నారు. నిధుల దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవి గిరిజన నిధులు గిరిజన నిధులు దుర్వినియోగం అయితే చట్ట ఉల్లంఘన కింద న్యాయస్థానాన్ని ఆశ్రయించి ప్రజలందరూ కలిసి న్యాయపోరాటం చేస్తామని స్థానిక ప్రజలు ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంత మైనటువంటి ఏనుకూరులో గ్రామ గిరిజన ప్రాంతాలలో ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ గిరిజనేతరులు ముత్యాదారులు అధికారులు ప్రతి గ్రామంలో ఉన్న గిరిజం లో ఉన్నటువంటి పర్సంటేజ్ ని బట్టి వాళ్లకు నిధులు కేటాయించాలని గిరిజనుల భాగస్వామ్యం లేకుండా నిధులను తమకు ఇష్టం వచ్చినట్టుగా ఓట్ల కోట్ల రూపంలో ఎలా కేటాయిస్తారని అక్కడున్నటువంటి స్థానిక గిరిజన ప్రజలు భీమా వ్యక్తం చేస్తున్నారు గిరిజనుల హక్కులను హరింప చేస్తూ గిరిజనుల యొక్క ప్రాంతాలలో కూడా గిరిజనులకు అందాల్సిన ఫలాలను అందనివ్వకుండా గుత్తేదారులు అధికారులు కలిసి చేస్తున్నటువంటి అన్యాయాన్ని గిరిజనులు ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని ఏజెన్సీ ప్రాంతాల్లో నిధులు ఏ గ్రామాలలో ఎంతమంది గిరిజనులు ఉన్నారు సమానంగా నిధులను ఏర్పాటు చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు. గిరిజనుల నిధులను దుర్వినియోగం చేస్తూ పక్కదారి పట్టిస్తూ అధికారులు గుత్తేదారులు కలిసి తమకు ఇష్టం వచ్చినట్టుగా నిధులను తమ ఏరియాలకు మళ్లించుకొని చట్ట ఉల్లంఘన చేస్తే చట్ట ఉల్లంఘన కింద న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తానని అక్కడున్న గిరిజన ప్రజలు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 బోర్డు కనుమరుగు

**- కెవి నరసింహ సమాచార హక్కు చట్టం కార్యకర్త**




**మక్తల్, మార్చి 02 (సామాజిక తెలంగాణ) :** సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయని పంచాయతీ కార్యదర్శి మొద్దు నిద్రలో అధికారులు బగ్గుమంటున్నా కె.వి నరసింహ సమాచార హక్కు చట్టం కార్యకర్త నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం కోల్పూర్ గ్రామ పంచాయతిలో గత కొన్ని నెలలుగా సమాచార హక్కు చట్టం 2005 బోర్డు లేకపోవడం విడ్డురం సమాచార హక్కు చట్టం 2005 బోర్డు లేక పంచాయతీ అధికారులు ఎవరు వారి పై అధికారి ఎవరో తెలియక ప్రజలు నానా రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారు కనీసం పంచాయతీ కార్యదర్శి ఫోన్ నంబర్ లేక ప్రజలు అనేక సార్లు పంచాయతీకి రావడం తిరిగి ఎల్లిపోవడం జరుగుతుంది. అలాగని పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు చెప్పిన కార్యదర్శి పేడ చెవినా పెడుతున్నట్టు కనబడుతుంది. కార్యదర్శి కావాలనే బోర్డును ఏర్పాటు చేయలేకపోతున్నాడు అని ప్రజలు అనుకుంటున్నారు. కార్యదర్శి కి చట్టం అంటే ఎందుకు అంత నిర్లక్ష్యం అని ప్రజలు వాపోతున్నారు నిర్లక్ష్యం చేసి చట్టాన్ని తుంగలో తొక్కే ఆలోచనలో ఉన్నట్టు కార్యదర్శి చేసే తీరు చుస్తే కనబడుతుంది. కాబట్టి చట్టాన్ని నిర్లక్ష్యం చేసే ఇలాంటి కార్యదర్శిలకు పై అధికారులు చట్టాల పై అవగాహన కల్పించాలి అని లేకుంటే విధుల నుండి తొలగించాలని గ్రామ ప్రజలు అలాగే కె.వి నరసింహ సమాచార హక్కు చట్టం 2005 కార్యకర్త( ఎం జె పి వి సి )మహాత్మా జ్యోతిబా పూలె వారధి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కోరడమైనది.

## ప్రతి ఒక్కరు శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలి

**అంగ రంగ వైభవంగా తీదేడు శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం - ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి - తీదేడు గ్రామ సర్పంచ్**



**చింతపల్లి, మర్చి2(సామజిక తెలంగాణ) :** ప్రతి ఒక్కరు శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అంగరంగ వైభవంగా జరుగుతుయన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చరిత్రకు ప్రతీకగా నిలిచిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఈ సంవత్సరం కూడా వైభవంగా బ్రహ్మోత్సవాలకు ముస్తాబయిందన్నారు. దేవస్థానం పరిసరాలు విద్యుత్ దీపాలతో, పుష్పాలతో అలంకరించబడగా, గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొన్నదన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని విశ్వకర్మ భజన బృందం, డప్పు చప్పులతో ఊరేగింపుగా గుట్ట ఎక్కుటతో పాటు కామదహనం జరిగిందన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు,నిత్య అన్నదానం, రథోత్సవం మహోత్సవం జరుగునన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయం, ఉచిత అన్న ప్రసాదం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, ఆలయ అర్చకులు సురభి సత్యనారాయణ శర్మ సోదరులు,సురభి ప్రభాకర్ శర్మ, మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు, ఉలుపాల శేఖర్ రెడ్డి,సోనగంటి గొవర్ధనాచారి, మాజీ పి.ఏ.సి.యస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య,గ్రామ పాలక వర్గం వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య,దాసరి కళమ్మ ముత్తయ్య,రెడ్డి పద్మ పరమేష్, సందె లక్ష్మయ్య, మర్ల యాదగిరి, శివర్ల పర్వతాలు, గ్రామ పెద్దలు మద్రు రామారావు, మోర కిరణ్, జూలురి శ్రీధర్, గ్రామ ప్రజలు, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాలో గణనీయమైన బొగ్గు ఉత్పత్తి

**మందమర్రి ఏరియా సింగరేణి జీఎం ఎన్.రాధాకృష్ణ**



**మందమర్రి, మార్చి 2 (సామాజిక తెలంగాణ):** సింగరేణి కంపెనీ స్థాయిలో మందమర్రి ఏరియా బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి,ఉత్పాకదత గణనీయంగా పెరిగిందని మందమర్రి ఏరియా సింగరేణి జీఎం ఎన్.రాధాకృష్ణ తెలిపారు. సోమవారం మందమర్రిలోని సింగరేణి జీఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫిబ్రవరి నెలలో బొగ్గు గనుల్లో సాధించిన ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు వెల్లడించారు.ఫిబ్రవరి నెలలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 2,24,500 టన్నులకు గాను 2,07,823 టన్నులను సాధించామన్నారు. సింగరేణి కంపెనీ స్థాయిలో మందమర్రి బొగ్గు గనుల్లో 93శాతం ఉత్పత్తి సాధించి మూడో స్థానంలో నిలిచాయన్నారు. ఇందుకు ఉద్యోగులు, ఆఫీసర్ల సమష్టి కారణమన్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరం 11 నెలల్లో 68శాతం ఉత్పత్తితో ఉన్నామని, ఏరియాలోని కేకే--5 గనిలో వరుసగా వందశాతం పైగా ఉత్పత్తి వస్తుందని పేర్కొన్నారు. కేకే5 గనిలో ఫిబ్రవరి నెలలో 19,500 టన్నులకు 20,193టన్నులతో 104శాతం, కళ్యాణిఖని ఓపెన్కాస్ట్ గనిలో 1,60,000టన్నులకు గాను 1,63,060 టన్నులతో 102శాతం ఉత్పత్తి, ఉత్పాదకతవచ్చిందన్నారు. కాసీపేట2 గనిలో 73శాతం, కాసీపేట1 గనిలో 66శాతం ఉత్పత్తి సాధించామన్నారు. వినియోగదారులకు క్వాలిటీతో కూడిన బొగ్గును సరఫరా చేసినప్పుడే సింగరేణి సంస్థ పోటీ మార్కెట్లో మనుగడ సాధిస్తుందన్నారు. ఏరియాలో ప్రైవేటు సెక్యూరిటీ టెండర్ల వ్యవహారంలో కొందరు అపోహలు సృష్టిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ యాజమాన్యం నిబంధనల ప్రకారం టెండర్ల ప్రక్రియ చేపడుతున్నామని, తప్పుడు కథనాలతో ఏరియాపై దుష్ప్రచారం తగదన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సమావేశంలో డీజీఎంలు అశోక్ (పర్సనల్), కిరణ్కుమార్(ఐఈడీ), ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతీ ఝా, ఫైనాన్స్ డిప్యూటీ మేనేజర్ ఎ.సరిత, సీనియర్ పర్సనల్ మేనేజర్ రావికంటి సత్యనారాయణ తదితతరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని వి.హాసినిని ఘనంగా సన్మానించిన సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్ రెడ్డి

**విద్యార్థిని హాసిని జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి పొందడం గర్వకారణం విద్యార్థులకు పాఠాలు భోధించి ఆశ్చర్య పరచిన సర్పంచ్**

జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక) మార్చి 02 : మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన వి.బలరాం మాధవి దంపతుల కుమార్తె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన వి. హాసిని జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రతిభ పాటవాలలో భాగంగా దస్తూరి చేతి వ్రాతలో జిల్లాస్థాయిలో తృతీయ బహుమతి పొందడం జరిగింది. విషయం





తెలుసుకున్న సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస్ రెడ్డి పాఠశాలకు చేరుకొని విద్యార్థిని విహాసిని శాలువతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. అదేవిధంగా అందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయుడు గణేష్ ను, విద్యార్థిని తండ్రి వి.బలరాం ను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మన బిజ్వారం గ్రామానికి చెందిన విద్యార్థిని హాసిని దస్తూరి చేతి వ్రాతలో జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి పొందడం గర్వకారణమని అన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థి కూడా హాసిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మా వంతు సహకారంగా పాఠశాల అభివృద్ధికై పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. వచ్చు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ ద్వితీయ బహుమతులు అందజేస్తామని అన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుకొని కనిపెంచిన తల్లిదండ్రులు, భోధించిన ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. అనంతరం విద్యార్థుల తరగతి గదికి వెళ్లి పాఠాలు భోధించారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలని వంట కార్మికులకు సూచించారు.

## రసాబాసగా సాగిన గ్రామసభ



**ఆర్మూర్, మార్చి02 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మండలం ఖానాపూర్ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామ సభలో చెట్ల నరికివేత పై గ్రామస్తులు పలువురు సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శిని నిలదీశారు. ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ బోదాసు నర్సింలు అధ్యక్షతన గ్రామసభ జరిగింది.ఈ గ్రామసభలో పలువురు మాట్లాడుతూ గ్రామంలో పది సంవత్సరాల నుంచి హరితహారంలో పెంచిన చెట్లను కొందరి అండతో నరికివేశారని చెప్పారు. ఏపుగా పెరిగిన చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా నరికి వేశారన్నారు. నరికిన చెట్లను ప్రజాప్రతినిధుల అండతో లక్షల రూపాయలకు విక్రయించారని విమర్శించారు. గత నెల రోజుల నుంచి 10 ఏళ్లుగా పెంచిన చెట్లను నరికి వేస్తున్న గ్రామ కార్యదర్శి నరసయ్య ఎందుకు చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం హరితహారంలో పర్యావరణ పరిరక్షణ కోసం పెంచిన చెట్లనన్నింటిని నరికివేసిన సర్పంచ్ బోదాసు నర్సింలు, ఉప సర్పంచ్ అల్లం రాజ నరసయ్య ప్రేక్షక పాత్ర వహించారని ధ్వజమెత్తారు. చెట్లను కొట్టివేసి విక్రయించిన కార్యదర్శి, గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోలేదని నిలదీశారు. ఈ విషయమై సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు గ్రామ కార్యదర్శి సమాధానం చెప్పాలని పట్టుబట్టి వాగ్వాదం చేశారు. హరితహారంలోని చెట్లను నరికి వేయడం దుర్మార్గమని బిజెపి మండల అధ్యక్షుడు సుంకరి వినోద్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకరి రవి చెప్పారు. అధికారులు విచారణ జరిపి చెట్లను కొట్టివేసిన వారితోపాటు ప్రోత్సహించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ గ్రామ సభలో ఉపసర్పంచ్ అల్లం రాజనర్సయ్య, గ్రామ కార్యదర్శి నరసయ్య, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సి ఎస్ ఆర్ నిధులనుండి లక్ష్మీపూర్ పాఠశాలకు కంప్యూటర్లు బహుకరణ



**గోదావరిఖని, మార్చి 2 (సామాజిక తెలంగాణ):** ఈరోజు స్థానిక లక్ష్మి పూర్ గ్రామంలోని పాఠశాలకు అభివృద్ధి ప్రదాత రామగుండం ముద్దుబిడ్డ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ అన్న ఆదేశాల మేరకు మరియు RMC మేయర్ మహంకాళి స్వామి సూచన మేరకు ఈరోజు CSR CD RFCL సహకారంతో 21వ డివిజన్ కార్పొరేట్ కందుల స్వరూప సతీష్ ఆధ్వర్యంలో MPUPS LAXMIPUR పాఠశాలలో జరిగినటువంటి కార్యక్రమంలో CSR నిధుల నుండి లక్ష్మీపూర్ పాఠశాలకు ఒక HPకంప్యూటర్, ఒక HP ప్రింటర్ మరియు పాఠశాల విద్యార్థులకు 70 స్కూల్ బ్యాగులు మరియు 210 నోటు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఎఫ్ సి ఎల్ సీఈఓ సంజీవ్ గులాటి, యునైటెడ్ హెడ్ ఎస్కే జిందాల్ డీజీఎం హెచ్ఆర్ సోమనాథ్, ఫైనాన్ సెక్రటరీ ఫయాద్ వినయ్ పాత్ర గారు మరియు సీనియర్ మేనేజర్ హెచ్ ఆర్ వెంకట్ రెడ్డి గారు, స్థానిక 21వ డివిజన్ లక్ష్మీపూర్ కార్పొరేటర్ కందుల సతీష్ స్వరూప గారు పాఠశాల అభివృద్ధి కోసం మాట్లాడుతూ స్కూల్ పిల్లలకి మధ్యాహ్న భోజనం కొరకు వంట అనడానికి ఇబ్బంది పడుతున్నారని వంటగదిని నిర్మించాలని మరియు రెండు గదుల పాఠశాల భవనం నిర్మించాలని RFCL అధికారులను కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించారుఈ యొక్క కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి శంకర్ భాగ్యలక్ష్మి, స్థానికులు సీనియర్ నాయకులు మాధవరావు, మెండెపోషం, పిట్టల రమేష్ మహమ్మద్ గౌస్ ఎరుకుల సంతోష్ అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు G.సూర్యనారాయణ గారు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ వై శ్రీదేవి గారు, లలితా బానోత్, కీర్తి కుమార్, రవి ప్రసాద్ గారు మరియు అనిత గారు పాల్గొనడం జరిగింది.

## రాహుల్ గాంధీనీ మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూం




గోదావరిఖని, **మార్చి 2, (సామాజిక తెలంగాణ) :** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గారితో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మరియు వారి సతీమణి మనాలి ఠాకూర్ తెలంగాణ రాష్ట్రాల నూతన జిల్లా అధ్యక్షులు మరియు పట్టణ అధ్యక్షులకు వికారాబాద్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ తరగతుల కార్యక్రమానికి నేడుAICC అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవ్వడం జరిగింది. హెలిప్యాడ్ వద్ద రాహుల్ గాంధీ గారికి ఘనస్వాగతం పలికిన అనంతరం రెండు రాష్ట్రాల ఉమ్మడి PAC సమావేశంలో పాల్గొని సభ్యులకు పలు కీలక అంశాలపై దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సమావేశంలో AICC జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏపీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్కం ఠాగూర్ పాల్గొన్నారు.

# గ్యాస్ మైనింగ్ మాఫియా చెలరేగుతుంటే ప్రశ్నించే ప్రజలపై కేసులా!

## ఎంపీ డీకే అరుణమ్మను కలిసిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి



**మక్తల్, మార్చి 02 (సామాజిక తెలంగాణ) :** మక్తల్ నియోజకవర్గంలోని మున్సి పాలిటీలకు గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులివ్వాలని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ గారిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ గారు కోరారు .తక్షణమే స్పందించిన జేజమ్మ మాట్లాడుతూ నర్వ మండలంలోని నర్వ -కొత్తపల్లి - లక్కరదొడ్డి, నాగిరెడ్డిపల్లి - ఉంద్యాల మరియు నర్వ - రాజుపల్లి గ్రామాల మధ్యన వీలైనంత త్వరలో (పీఎంజీఎస్ వై) కింద బీటీ రోడ్లు మంజూరు చేయిస్తానని అదేవిదంగా సీసీ రోడ్లు హైమాస్ట్ లైట్స్ కు ఎంపీ నిధుల నుండి వేయిస్తానని హామీ ఇచ్చారు.

## వనపర్తి రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పరిస్థితి విషమం



**వనపర్తి, మార్చి 02 (సామాజిక తెలంగాణ) :** వనపర్తి మండలం చిట్యాల మార్కెట్ యార్డ్ ముందు రాత్రి 8 గంటలకు పల్సర్ బైక్ కారు ఢీకొన్న ప్రమాదంలో బైక్ పై ఉన్న బిజినపల్లి మండలం మహాదేవుని పేట కు చెందిన హేమంత్, శ్రీకాంత్, విజయ్ గాయపడ్డారు. ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో మహబూబ్నగర్ ఆసుపత్రికి తరలించగా ఒకరికి వనపర్తి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. వనపర్తి రూరల్ ఎస్సై రిషి కేస్ తెలిపినారు. కుటుంబ సభ్యుల వారి వెంట నే ఉన్నారు. ఫిర్యాదు అందలేదని చెప్పారు.

## నల్గొండ జిల్లా విద్యుత్ శాఖలో ఇష్టారాజ్యం




**నల్గొండ బ్యూరో మార్చ్ 2 (సామాజిక తెలంగాణ):** నల్గొండ డివిజన్ పరిధిలో నాలుగు సబ్ డివిజన్లో ఉంటాయి అందులో ఒక సబ్ డివిజన్ ఒక ఏడి నలుగురు ఏఈ అధికారులు పని చేయుచున్నారు. ఆ అధికారులు ఏ టైంలో ఆఫీసులో ఉంటారు ఉండరు తెలియదు కానీ కొందరు రైతులు ఒక చిన్న పని కోసం ఉదయం 11:00 కి వచ్చి సాయంత్రం 5 గంటల వరకు ఆ మండల ఆఫీసులో ఒక ఆఫీసర్లు అందుబాటులో ఉండరు ఒకవేళ ఒక మండలంలో ఒక అధికారి ఉన్నచో ఆ రైతు లు వెళ్లి ఆ సమస్య చెప్పితే ఆ సమస్య నాది కాదు మాపై అధికారులు లేదు మా కింద అధికారి లేడు అని రైతులకు నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ పంపిస్తారు. నల్గొండ జిల్లా రైతుల గోడు ఒక మండల అధికారికి కాలు చేసి అడుగుతే రైతులు ఇబ్బందులు పడుతున్న మీ ఆఫీసులో ఒక ఎంప్లాయ్ కూడా లేరు సార్ అని అడిగితే అంతా నా ఇష్టం మీరెవరు మమ్మల్ని అడుగుతున్నారు. ముఖం చాటేసి వెళ్ళిపోతున్న అధికారులు

## మహిళా సమాఖ్య సంఘం భవనం నిర్మాణ పనులకు గౌరవ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శంకుస్థాపన



**నల్గొండ బ్యూరో, మార్చ్ 2 (సామాజిక తెలంగాణ) :** నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో మహిళల సాధికారతకు దోహదపడేలా నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘం భవనం నిర్మాణ పనులకు గౌరవ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ అభివృద్ధిలో భాగంగా రూ. 25.00 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మహిళా సంఘాలకు స్వంత భవనం ఏర్పాటుతో సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూల వాతావరణం కలుగుతుందని, గ్రామంలో మెరుగైన రహదారి సదుపాయం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం



**నల్గొండ బ్యూరో, మార్చ్ 2 (సామాజిక తెలంగాణ) :** ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించి, రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో మౌలిక వసతుల అభివృద్ధి, వైద్య సిబ్బంది సమస్యలు, ఔషధాల లభ్యత వంటి అంశాలపై చర్చించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, రామన్నపేట ప్రాంత ప్రజలకు అన్ని విధాలుగా మెరుగైన వైద్య సేవలు అందేలా కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.

## రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జూనియర్ అసిస్టెంట్



మేడ్చల్ : మేడ్చల్ జిల్లా కుతుబుల్లాపూర్ తహసీల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గణేష్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ కోసం తహసీల్ కార్యాలయాన్ని సంప్రదించిన బాధితుడికి జూనియర్ అసిస్టెంట్ రూ.20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో మొదటి విడతగా రూ.5 వేలు తీసుకోగా చివరి విడతగా సోమవార రూ.15 వేలు లంచం తీసుకుంటూ సిటీ రేంజ్ వన్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు.

---

**ఏన్కూరు (ప్రతినిధి బ్యూరో) మార్చి 03 (సామాజిక తెలంగాణ న్యూస్) :** ఏన్కూర్ పోలీస్ స్టేషన్లో వసంతరావు హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ఏనుకూరు మండలం ఇమామ్ నగరంలో ఒక గోడం లీజుకు తీసుకొని నడిపిస్తుండగా దొంగలు పడి 830 బండలు ఉండాల్సింది, చోరీ తర్వాత రికవరీ కాలేదు ఇంకా 600 చిల్లర రావాల్సి ఉంది వాటి విషయంలో వసంతరావు కుటుంబీకులు పెద్దమనుషులు ఏజెన్సీలో జరిగిన దొంగతనంపై అందరూ కలిసి కేసు పెట్టాలని ఎంక్వయిరీ చేయాలని కేసు రాసి ఏనుకూరు పోలీస్ స్టేషన్లో ఇవ్వగా ఆ కేసును ఆ బండలు ఎవరెవరు తీసుకున్నారు ఎవరు అమ్ముకున్నారు ఎవరు ఎక్కడ దాశారు బాధితులు చెబుతామన్నా కూడా ఎటువంటి ఇంక్వయిరీ చేయకుండా కేసులు జాప్యం చేసుకుంటూ మూడు నెలలపాటు ఏనుకూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ అధికారులు వద్దకు తిరిగినా కూడా ఎటువంటి ఎంక్వయిరీ చేసి బండలు రికవరీ చేయలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొన్ని రోజులు అయినాక ఎస్పీ ఆఫీస్ కి వెళ్లి అధికారులకు తెలియజేయ చేశారు కేసు ఫైల్ చేసి బండలు రికవరీ చేయమని ఎస్పీ ఆఫీస్ అధికారులు ఫోన్ చేసి చెప్పినా కూడా ఎస్సై ఎటువంటి స్పందన లేకుండా కేసును పట్టించుకోకుండా జాప్యం చేశారు ఆ జాప్యం వెనక ఉన్నటువంటి ముడుపుల పరమ అని ప్రజలు బాధితులు జరిగిన అన్యాయం పై స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు వసంతరావు ఏజెన్సీ కేసు విషయంలో రాయల నరసింహారావు దగ్గర కొన్ని బండలు అతని దగ్గర ఉన్నాయి బాధితులు తెలియజేశారు అతను కూడా ఏజెన్సీ నిందితుడుగా ఉన్నాడు ఆ కేసునుండి తప్పించుకోవడానికి హెచ్పి గ్యాస్ ఏజెన్సీ కేసులో వసంతరావుకి హెల్ప్ చేయొద్దని సిహెచ్ విజయ్ ని పెద్దమనిషి అయిన నరేష్ ని వసంత్రావును హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ కేసు విషయంలో మీరు అతనితో తిరగవద్దు అంటూ మి మీద కేసులు పెట్టిస్తాను మిమ్మలను నా బ్యాచ్తో కొట్టిస్తాను అని హెరాస్ చేస్తున్నాడు విజయ్ వసంతరావు ఇంట్లో గొడవలు అవడంతో వాళ్ల పెద్దమనిషి అయినటువంటి నరేష్ దగ్గరకు రాగా నరేష్ రాయల నరసింహారావుని అతని అనుచరుడైన కొవ్వూరి నాగేశ్వరరావు ఫోన్లో ఎందుకు హేరాస్మెంట్ చేస్తున్నారూ నువ్వు చేసేది కూడా ఇల్లిగల వ్యాపారమే కదా నీకు ఎటువంటి పర్మిషన్స్ లేకుండా నడుపుతున్నావు ఏజెన్సీ ఏరియాలో నీకు ఎవరు పర్మిషన్ ఇచ్చారు హెచ్పి ఇండియన్ గ్యాస్ జనావాసంలో అమ్మడం తప్పు కదా అని ప్రశ్నించినందుకు ఏన్కూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పెద్దమనుషులైనా వారిపై కేసులు బరాయించడం సరికాదని బాధితులు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అసలు ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం ఏంటని జనావాసంలో 30 సంవత్సరాలుగా గ్యాస్ రేటు ఎనిమిది వందల తొంబై రెండు రూపాయలు ఉండగా దానిని 950 నుండి 1100 వరకు గ్యాస్ అమ్ముతూ జనావాసంలో పంచాయతీ కాంప్లెక్స్ ఆపోజిట్లో 250 పైన బండలు పెడుతూ ఎక్కడ ఫైర్ అవుతుందో నన్న భయంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు దీనిపై ఎస్సై కు కంప్లైంట్లు ఇచ్చినా కూడా పట్టించుకోకుండా ప్రశ్నించిన పెద్ద మనుషుల పై కేసులు పెట్టడం ఏంటని బాధితులు ప్రజలు అనుకుంటున్నారు 100 కూడా కాల్ చేసిన కూడా ఎటువంటి స్పందన లేకుండా జనావాసం లో ఉన్న ఆ గ్యాస్ పర్మిషన్ లేకుండా కొన్ని సంవత్సరల నుంచి నడుపుతున్నందుకు అతనిపై చట్టపరమైన

**ఎస్సీ ఎస్టీ కేసులను పట్టించుకోని ఖాకీ. అట్రాసిటీ ఆక్ట్ పేరుకే నా**
**అధికార పార్టీకే కొమ్ముకాస్తున్న ఖాకి**
**సమస్యల పరిష్కారమా సెటిల్మెంట్ అడ్డానా ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు**
**ప్రశ్నించే ప్రజల పై పెద్దమనుషులపై తప్పుడు కేసులు బనాయిస్తున్న ఎస్ఐ**
**ముడుపుల అందితేనే కేసుల పరిష్కారమా**
**కంప్లైంట్ ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా సివిల్ సప్లై డీఎస్ఓ డిటి ఆర్ఐలు ఎక్కడలి**
**అధికారులపై చర్యలు తీసుకోకపోతే నిరసనలు తప్పవంటున్న ప్రజలులి**
**ఏనుకూరులో పోలీస్ వాళ్ళపై స్పెషల్ ఎంక్వయిరీ వేయించండిలి**
**ఇల్లీగల్ గ్యాస్ దంధాచేసే వ్యక్తిని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్న ఎస్ ఐలి**

క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా ప్రశ్నించిన వారిపై కేసు లు నమోదు చేయడం బెదిరించడం కేసులు పెట్టడం ఏమిటని ప్రజల అంటున్నారు పోలీస్ స్టేషన్ కి వెళితే డబ్బులు ఉన్నవారికి న్యాయం జరుగుతుందని ప్రజలు కన్నీరు మున్నీరవుతున్నారు.

**రాయల నరసింహారావు కొవ్వూరి నాగేశ్వరరావు ఇతనిపై ఎస్సీ ఎస్టీ కంప్లైంట్ ఇచ్చినా కూడా స్పందించినీ ఎస్.ఐ**

నరసింహారావు అనే వ్యక్తి ఏనుకూరు గ్రామంలో గత 30 సంవత్సరాల నుంచి జనావాసంలో హెచ్పీ గ్యాస్ ఇండియన్ గ్యాస్ రెండు కంపెనీలను పర్మిషన్ లేకుండా జనావాసంలో ఏటువంటి ఫైర్ ఎగ్జిట్స్ లేకుండా జనావాసంలో ఉంచుతూ ఎక్స్పైర్ డేట్ అయిన బండలు కూడా ఉంచుతూ ఏనుకూరు నడిబొడ్డులో పంచాయతీ కాంప్లెక్స్ ఎదురుగా భయాందోళన సృష్టిస్తున్నాడు అతనిపై సివిల్ సప్లై అధికారులు ఏనుకూరు రెవిన్యూ అధికారులు జనవాసంలో ఉంచుతున్నందుకు పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదు జాప్యం చేస్తూ ముడుపుల పరవమా అని ప్రజలు అనుకుంటున్నారు ఇతనిపై కంప్లైంట్ ఇస్తే కంప్లైంట్ పై స్పందించి కేసు ఫైల్ చేయకుండా పెద్దమనుషులను తీట్టిన అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టిన ఆ విషయం కూడా పక్కనపెట్టి బెదిరిచ్చిండని చెప్తే కేసు పెట్టడం చట్ట విరుద్ధమని ప్రజలు ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు

**సివిల్ సప్లై అధికారులు ఎక్కడ డీఎస్ఓ డీటీ ఆర్ ఐ ఎక్కడ**

కంప్లైంట్ ఇచ్చి 50 డేస్ దాటుతున్న కూడా ఇటువంటి స్పందన లేకుండా దాన్ని సీజ్ చేయకుండా జాప్యం చేయడం వెనుక ఉన్న ప్రధాన కారణాలు ఏమిటి ముడుపుల పరవమ ముడుపుల జాప్యమా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అసలు సివిల్ సప్లై అధికారులు అతని దగ్గరకు వచ్చి ఎందుకు సీజ్ చేయట్లేదు ఉన్నతాధికారులు వాళ్ళ పైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రాయల నరసింహారావు పైన కూడా కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు కూడా పెట్టాలని. ఎటువంటి పర్మిషన్లు లేకుండా గ్యాస్ రెండు కంపెనీలు జనవాసంలో పెద్ద ఎత్తున బండలు పెట్టడం అది క్రిమినల్ కేసుగా భావించి ఎటువంటి పరిమిషన్ లేన ఒదున చట్టపరమైన చర్యలు తీసుకొని అది సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు

**ఇల్లీగల్ గ్యాస్ తందా నడుపుతున్న వక్తిని పర్మిషన్ ఉందా అని అడిగితే విలేకరులపై ముడుపులతో కేసులు పెడుతున్న ఎస్ ఐ**

చెకింగ్లో రోడ్లమీద వచ్చే వారిని పట్టుకొని డబ్బులు ఇచ్చే వారిని వదిలేస్తున్నారని డబ్బులు ఇవ్వని వారిని. పైనుండి ఫోన్లో రికమండేషన్ చేసిన వారిని వదిలేస్తున్నారని ఇలా ఎన్నో కేసుల్లో కేసుకు పదివేల చొప్పున కొన్ని కేసులో 2000,. బండ్లు పట్టుకున్న వారిని 500 నుంచి 2000 వరకు డిమాండ్ చేస్తున్నారు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తదుపరి పోలీస్ అధికారులపై ఇంటిలిజెన్సీ ఎస్బి డిపార్ట్మెంట్లో కంప్లైంట్ లు వెళ్లినా కూడా ఏటువంటి ఇంక్వైరీ చేయట్లేదు అని ప్రజలు బాధలను వ్యక్తపరుస్తున్నారు. ఏనుకూరు పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ ఒక కేసులో కేసుకు సంబంధించి కొందరిని టార్గెట్ చేసి ఇన్ఫర్మేషన్ చెప్పకుండా మాతో సైన్లు చేయించుకోవడం ఆధార్ కార్డులు తీసుకోవడం ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెట్టడానికి చూస్తున్నారు అని పెద్ద మనుషులు బాధితులు ప్రజలు అంటున్నారు కొందరు కానిస్టేబుల్స్ పట్టుకోవడం స్టేషన్లో బండ్లు పెట్టడం స్టేషన్లో బండ్లు పెట్టే అధికారం ఎవరిచ్చారు డబ్బులు ఇవ్వగానే పంపివ్వడం ఇలాంటివి చేస్తున్నారని ప్రజల ఆవేదన చెందుతున్నారు డబ్బులు వచ్చే కేసులు మాత్రమే టేకప్ చేస్తున్నారని ప్రజలలో గుసగుసలు ఇలాంటి అధికారులపై డిస్పో యాక్షన్ సస్పెన్షన్ వేటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు బాధితులు డిమాండ్ చేస్తున్నారుప్రశ్నించే కొందరు ప్రజా ప్రతినిధుల మీద జర్నలిస్టుల మీద కక్షలు కట్టి మిమిక్రీ సెల్ ఫోన్ లో రికార్డ్ చేయించి ఇంక నాలుగు చెప్పి కేసులు కడతామని బెదిరిస్తున్నారు కొందరిపై ఎస్సై కేసులు కడుతున్నారు ప్రజలు బాధితులు ఆవేదనలు వ్యక్త పరుస్తున్నారు అట్టి అధికారులపై డిస్పో ఇన్ యాక్షన్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విలేకరులు ప్రజలు బాధితులు కోరుతున్నారుడీలర్ వసంతరావు హెచ్.పీ గ్యాస్ కేసులో వసంత్ రావని స్టేషన్లో ఒక్కడిని నిర్బంధించి నీ మీద అన్ని కేసులు పెడతా ఏం పీకుతావ్ గొట్టం గాడిదవి చెయ్యనీ తప్పులు కూడా ఒప్పుకోమని వసంతరావు ను బెదిరించింది కేసు డీల్ చేసేది ఒకళ్ళు ఫోన్ పే కొట్టేది ఒకళ్ళకి ఫోన్ పే గూగుల్ పే చెక్ చేసి ఎంక్వయిరీ చేయగలరు ప్రజలు కోరుతున్నారు ఈ విషయంపై పై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు ప్రజలు కోరుతున్నారు.



## బుద్ధవనాన్ని అంతర్జాతీయ విశ్వశాంతి కేంద్రంగా తీర్చిదిద్దుతాం : మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగార్జున సాగర్, మార్చి 2 (సామాజిక తెలంగాణ) :** ప్రపంచవ్యాప్త ఆధ్యాత్మిక అన్వేషకులకు తెలంగాణను ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు స్పష్టం చేశారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో నిర్వహించిన '3వ బుద్ధ ధమ్మ యాత్ర' ముగింపు వేడుకలకు మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కల్బుర్గిలోని సిద్ధార్థ బుద్ధ విహార్ నుంచి ప్రారంభమైన ఈ ధమ్మ యాత్ర, శాంతి సందేశాన్ని చాటుతూ పవిత్ర నాగార్జునసాగర్ తీరానికి చేరుకోవడం సంతోషదాయకమని చెప్పారు ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ నేల మన నాగరికతకు గర్వకారణమని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి బుద్ధుని బోధనలే పునాది అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం బౌద్ధ వారసత్వ సంపదకు కొత్త జీవం పోస్తోందని వివరించారు. రాష్ట్రంలోని బౌద్ధ క్షేత్రాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతోందని మంత్రి వెల్లడించారు. ఫణిగిరి, నేలకొండపల్లి, ధూళికట్ట వంటి చారిత్రక బౌద్ధ క్షేత్రాలను బుద్ధవనంతో అనుసంధానిస్తూ ప్రపంచ స్థాయి యాత్రా అనుభవాన్ని కల్పించేలా పర్యాటక సర్క్యూట్‌ను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. అలాగే ఆధునిక సాంకేతికత ద్వారా బుద్ధుని బోధనలను యువతకు చేరువ చేసేందుకు ఇక్కడ ఒక 'డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్'ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో అంతర్జాతీయ బౌద్ధ సమాజాన్ని ఆహ్వానించి, ఇక్కడ ఆరామాలు, ధ్యాన కేంద్రాలను నిర్మించడం ద్వారా బుద్ధవనాన్ని ఒక 'విశ్వశాంతి కేంద్రం గా తీర్చిదిద్దుతామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అనిశ్చితితో నిండిన ప్రస్తుత ప్రపంచానికి బుద్ధవనం ఒక దారిచూపే దీపంలా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, బుద్ధవనం ప్రాజెక్ట్ మెంటర్ ఆంజనేయ రెడ్డి, ప్రాజెక్ట్ సంఘ డైరెక్టర్ సాంగ్సాక్ కోవిడో,

**బుద్ధవనంలో దమ్మ యాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి**



సాంస్కృతిక రాయబారి గగన్ మాలిక్, కలెక్టర్ చంద్రశేఖర్, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, థాయిలాండ్, భారత్ నుంచి వచ్చిన బౌద్ధ భిక్షువులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో బౌద్ధ ఉపాసకులు పాల్గొన్నారు.

## చందనపల్లి లో రోడ్డు ప్రమాదం - ఇద్దరు యువకులు మృతి



**నల్లగొండ బ్యూరో, మార్చి 2 (సామాజిక తెలంగాణ):** నల్గొండ మండలం చందనపల్లి గ్రామంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఇంటర్ పరీక్ష రాయాలనే ఆశతో బయలుదేరిన ఇద్దరు యువకులు మార్గమధ్యంలోనే మృతిచెందారు. శాలిగౌరారం మండలం బండమీది గూడెం గ్రామానికి చెందిన గైగుల్ల వంశీ (20), ఉట్కూర్ గ్రామానికి చెందిన గుడిసె రవి (20) స్ప్లెండర్ ప్లస్ బైక్ పై నల్గొండకు వస్తుండగా, చందనపల్లి వద్ద ఎదురుగా వచ్చిన ఎస్ పి ఆర్ స్కూల్ కు చెందిన బస్సు అకస్మాత్తుగా యూ-టర్న్ తీసుకోవడంతో ఘోర ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. బైక్‌ను ఢీకొట్టిన బస్సు కారణంగా ఇద్దరు యువకులు తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇంటర్ పరీక్ష రాయడానికి వెళ్లిన ఇద్దరు విద్యార్థులు ఇలా మధ్యలోనే ప్రాణాలు కోల్పోవడం ప్రతి ఒక్కరినీ కలచివేసింది. తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి ఎదగాలని కలలు కన్న కుటుంబాలకు ఈ ఘటన పెద్ద దెబ్బగా మారింది. ప్రైవేట్ స్కూల్ బస్సులు రోడ్లపై అతి వేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు బలైపోతున్నాయనే విమర్శలు మళ్లీ వెల్లువెత్తుతున్నాయి. వంశీ తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నల్గొండ రూరల్ ఎస్ఐ సైదా బాబు తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, మృతుల కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## ఇంటర్ విద్యార్థి ల ప్రాణాలు తీసిన ఎస్ పి ఆర్ స్కూల్ ను సిజ్ చేయాలి

### ఎస్ఎఫ్ఐ నల్లగోండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్



**నల్లగొండ బ్యూరో, మార్చి 2 (సామాజిక తెలంగా) :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్షలు రాయడానికి వస్తున్న ఇద్దరు విద్యార్థులు ఎస్పీఆర్ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి బలి కావడం బాధాకరం. తక్షణమే నల్గొండ పట్టణంలోని ఎస్పిఆర్ స్కూల్ ను సీజ్ చేసి మరణించిన విద్యార్థుల ను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ఎస్పిఆర్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలకు విరుద్ధంగా పాఠశాలలను నడుపుతూ, విద్యాప్రామాణాలు తుంగలో తొక్కి విద్యార్థుల మానసికతను దెబ్బ తీయడమే గాక సోమవారం ఇంటర్ విద్యార్థుల ప్రాణాలు తీసేదాకా రావడం దూరదృష్టకరం అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మరణించిన విద్యార్థుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఎస్పిఆర్ స్కూల్ యాజమాన్యం ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు తగిన పారితోషికం అందించే విధంగా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా లో ఇటీవల కాలంలో స్కూల్ బస్సు ప్రమాదాలలో విద్యార్థులు మరణిస్తా ఉంటే నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వుండాల్సిన బస్సు డ్రైవర్ ల నిర్లక్ష్యాని కి పిల్లల ప్రాణాలు గాలిలో కలుస్తున్న పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఇప్పటికైనా ఎస్పీ ఆర్ స్కూల్ ను సీజ్ చేయాలని లేని పక్షంలో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## 12 వ బెటాలియన్ లో ఘనంగా దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు




**నల్లగొండ బ్యూరో, మార్చి 2 (సామాజిక తెలంగాణ) :** 12వ బెటాలియన్, అన్నేపర్తిలో శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు 92 వ జయంతి వేడుకలను కమాండెంట్ కె. వీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ కె. వీరయ్య మాట్లాడుతూ, మంథని శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి శ్రీపాదరావు విజయం సాధించినట్లు తెలిపారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై, అన్ని పార్టీల మద్దతుతో శాసనసభ స్పీకర్‌గా పదవిని అలంకరించారని పేర్కొన్నారు. ఆ పదవికి ఆయన ప్రత్యేక గౌరవం తీసుకువచ్చారని రాజకీయ ప్రముఖులు, విశ్లేషకుల ప్రశంసలు పొందినట్లు తెలిపారు. స్పీకర్ పదవిని బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, తన నియోజకవర్గ ప్రజలతో సన్నిహితంగా ఉండి అభివృద్ధిపై దృష్టి సారించారని కొనియాడారు. విమర్శలను పట్టించుకోకుండా, ప్రశంసలకు లొంగకుండా ప్రజాసేవలో ముందుకు సాగిన మహనీయుడని పేర్కొన్నారు. మహానుభావుల జీవితాలు సమాజానికి మార్గదర్శకమని, వారి త్యాగం, క్రమశిక్షణ, సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. యువత సత్సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు సి.హెచ్. ఆంజనేయ రెడ్డి, నర్సింగ్ వెంకన్న, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran<
printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor
P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com